www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 302 ఆదివారం, జూలై 13, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400








# న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

- చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి
- కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి
- న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్
- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్

/హైదరాబాద్,జులై 12: న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం మిగతా2లో...

## సిఎం రేవంత్‌తో మహేంద్ర దేవ్ భేటీ



/హైదరాబాద్,జులై 12: సీఎం రేవంత్ రెడ్డిని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్ర దేవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో మిగతా2లో...

## కాళేశ్వరంపై కావాలనే దుష్ప్రచారం

మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు



2లో

## ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

- తుది నివేదిక వచ్చిన తరవాతనే పూర్తి అవగాహన
- మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు



విశాఖపట్టణం,జులై 12: అహ్మదా బాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిం చారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచిం చారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు–, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు మిగతా2లో...




## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

- కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలన

న్యూఢిల్లీ, జులై 12: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు– తెలుస్తోంది. త్వరలోనే దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టనున్నట్లు– కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. ఆగస్టులో ఓటర్ల జాబితా సవరణని ప్రారంభించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఇప్పటికే మిగతా2లో...

## కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయాలు
- వీటిని అభినందించలేకపోతున్న బిఆర్ఎస్
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్,జూలై12: కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణ యాలను అభినందించేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహి ంచిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మిగతా2లో...



## కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రచారార్భాటం

- స్కూటీలు, పెళ్లికి లక్ష నగదు, తులం బంగారం ఏవీ
- ప్రభుత్వంపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

రంగారెడ్డి,జూలై12: ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు.ఎన్నికల ముందు అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లికి లక్ష రూ.ల మిగతా2లో...

## ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు

- భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం



హైదరాబాద్,జులై 12: నీటిపా రుదల ప్రాజెక్టులకు భూసేకరణ, సహాయ – పునరావాస పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సరైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అంశాలపై సచివాల యంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిం చారు. చాలా కాలంగా భూసేకరణలో జాప్యం కారణంగా గడువులోగా పనులు పూర్తికావడం లేదన్నారు. అంచనా వ్యయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్క రించేందుకు భూ యజమానులు తదితరులతో సంప్రదింపులు జరపాలి. పరిహారం, పునరావాస ప్రక్రియను పార దర్శకంగా, సున్నితంగా నిర్వహించాల్సి ఉంటు–ంది. ఆలస్యం చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత పెరగడంతో పాటు– చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. తద్వారా పనులకు ఆటంకం కలుగుతుంది.జిల్లా స్థాయిలో సమన్వయం ఎంతో ముఖ్యమని.. పనుల పురోగతికి ఆటం కంగా మారిన సమస్యలను పరిష్కరిం చేందుకు కలెక్టర్లతో సమన్వయం మిగతా2లో...

## రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

- వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



నల్లగొండ,జులై 12: తెలంగాణలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చా మని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతు న్నాయని చెప్పుకొచ్చారు. శనివారం నల్లగొండలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణలో 17 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్‌కి వెళు _న్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాష్ట్రం వాహన సారథిలోకి మిగతా2లో...

# సిఎం రేవంత్‌తో మహేంద్ర దేవ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ భేటీ- జరిగింది. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే అంశంపై ఇరువురి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్టు- సమాచారం. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న ముఖ్యమంత్రి.. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు- సేవా రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా కూడా పాల్గొన్నారు.

# ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

(మొదటి పేజీ తరువాయి)

రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్-లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు-, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్ధామని విలేకరులతో అన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. ప్రత్యేక సవరణకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూనే ఈసీకి సుప్రీంకోర్టు కొన్ని సూచనలు చేసింది. బీహార్ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోనూ ఇదే ప్రక్రియను చేపట్టనుందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సిద్ధమవుతున్నట్లు- కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆయా రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు- ఈసీ అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి షెడ్యూల్‌ని త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# కాళేశ్వరంపై కావాలనే దుష్ప్రచారం

- మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట,జులై 12:** కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కావాలనే పదేపదే కాళేశ్వరం కూలిపోయిందని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నీటిని ఉపయోగించకుండా పక్కన పెట్టారని అన్నారు. సిద్దిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయని అన్నారు. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం అన్నారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

# కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

మద్దతు ఇచ్చింది. బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా? అని ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా ఎందు కు మార్చారో భారత రాష్ట్ర సమితి నేతలు చెప్పాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశా రు.ఆయన మీడియాతో మాట్లాడారు. చర్చకు రాకుండా సీఎంని ఎం దుకు దూషిస్తున్నారని ప్రశ్నిం చారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని ప్రజలు ఆశిస్తు న్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ గురించి తాము మాట్లాడుతుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రచారార్భాటం

(మొదటి పేజీ తరువాయి)

నగదు, తులం బంగారం ఇస్తామని చేసిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను టార్గెట్ చేసిన ఆమె, ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తరచూ వెళ్లే వ్యక్తిగా, రాష్ట్రానికి తక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ-లు మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలతోనే నిండి ఉన్నాయని ఆరోపించిన కవిత, సీఎం సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్‌లో అంబులెన్సులకు డీజిల్ లేక అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు.రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 50 శాతం వరకు నాణ్యతలేని దొడ్డుబియ్యమే ఉండటం దారుణమని వ్యాఖ్యానించిన ఆమె, దీనిని ఆధారాలతో నిరూపిస్తామని చెప్పారు. మరోవైపు ఉచిత బస్సు ప్రయాణాల పేరుతో గ్రామాలకు వెళ్లే బస్సులను తక్కువ చేశారని, ఫ్రీ పథకాలు అందిస్తామనే చెప్పి సేవలు కట్ చేసిన దారుణ పాలన ఇది అని విమర్శించారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కూడా ఆమె ఆరోపించారు. ఇది పనిచేసే ప్రభుత్వం కాదు... ప్రజలే వెంటే ఉండి పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని హేళన చేసిన కవిత, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ.. న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు. మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయ వాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయ వాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతు న్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ- తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండు తుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

# బిసిలను మరోమారు మోసం చేస్తున్న రేవంత్

- రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగా ఆర్డినెన్స్ చెల్లదు
- ఎన్నికలు త్వరగా ముగించాలనే ఆర్డినెన్స్ ప్రతిపాదన
- బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు



**న్యూఢిల్లీ, జులై 12:** బీసీలని ముఖ్యమంత్రి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు. శనివారం ఢిల్లీలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నిం చారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలపెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన కనీస ప్రస్తావన ఎందుకు చేయలేదని నిలదీశారు. సెప్టెంబర్‌లోపు బీసీ రిజర్వేషన్లను తేల్చాలని తెలంగాణ హై కోర్టు ఆదేశించిందని.. కాబట్టే ఎన్నికలు త్వరగా నిర్వహించి మరోసారి బీసీలని మోసం చేయడానికే రేవంత్‌రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని విమర్శించారు. రాష్ట్రపతి దగ్గర 42శాతం రిజర్వేషన్‌లకు సంబంధించిన బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తే.. ఆ బిల్లుకి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి కనీస ఇంగిత జ్ఞానం లేదని, బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ అస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తోందని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు. రిజర్వేషన్లు కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు- చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందో లెక్కలు తేలిస్తే న్యాయస్థానాల్లో వాదన నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. కులాలకు సంబంధించిన జనాభా ప్రామాణిక గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలు వెంటనే విడుదల చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. 2021లో వికాస్ కిషన్‌రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు- బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాటించిందా అని నిలదీశారు. బీఆర్‌ఎస్, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్ల పేరుతో బీసీలను గతంలో వంచించాయని మండిపడ్డారు. ఇప్పుడు ఇదేవిధంగా రేవంత్‌రెడ్డి బీసీలను దగా చేసి ఓట్లు- దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**
**నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,జులై 12:** తెలంగాణలో బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఇప్పటికే గోల్కొండ బోనాలు ముగియగా సికింద్రాబాద్ లష్కర్ బోనాల జాతర నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- పూర్తి చేశారు. ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిన మహంకాళి బోనాలు జరగనున్నాయి. ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించ నున్నారు. లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకా శంతో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటోంది. ఆదివారం మహంకాళి బోనాలకు ఉదయం 4.10 బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ ధర్మకర్త కుటుంబం నుంచి అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. సోమవారం రోజు రంగం భవిష్యవాణితో పాటు- అమ్మవారి అంబారి ఊరేగింపు, ఆదివారంరాత్రి, సోమవారం రాత్రి అమ్మవారి ఫలహర బండ్ల ఊరేగింపు ఉంటుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్ లు ఏర్పాటు- చేశారు భక్తులు. బాట షోరూం నుంచి 2 , రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి 2, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 2 క్యూలైన్లు ఉన్నాయి. క్యూ లైన్ లో 16 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు- చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 70 సీసీటీ-వి



కెమెరాల నడుమ బోనాల జాతర జరగనుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా, మొబైల్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి జోగినిలు, శివశక్తులకు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం కేటాయించారు. శివ శక్తులు, జోగినిల కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు సమయం కేటాయించారు.

# ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాలన్నారు. ప్రతి స్థాయిలోనూ పనులు సాఫీగా జరగాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల స్థితిగతులపై ఆరాతీసిన మంత్రి ఉత్తమ్.. ముఖ్యమైన సమస్యలను గుర్తించారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమన్నారు. కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించే కీలకమైన పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ ప్రాజెక్టుల పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కాలువ లైనింగ్ మొదలు సొరంగాల వరకు ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఉత్తమ్ ఆదేశించారు.

# రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

(మొదటి పేజీ తరువాయి)



ఎంట్రీ- అయిందని చెప్పారు. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అన్నీ వాహన సారథిలో చూసుకోవచ్చని తెలిపారు. ఏఐ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇచ్చేలా చేస్తున్నామని అన్నారు. యాక్సిడెంట్‌లు చేస్తే లైసెన్స్‌లు వెంటనే రద్దు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆటోమేటిక్ -టె-స్టింగ్ స్టేషన్, స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకువచ్చామని నొక్కిచెప్పారు. డ్రైవింగ్ -ట్రైనింగ్ సెంటర్లు వస్తున్నాయని... అక్కడ -ట్రైనింగ్ తీసుకున్న తర్వాతనే లైసెన్స్‌లు వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో రూ.8 కోట్లతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇది తెలంగాణలోనే రెండవ ఆఃూ సెంటర్ అని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్‌లో కొట్లాడారని గుర్తుచేశారు. నిజాం కాలంలో మొదటి డిపో నార్కెట్‌పల్లి అని ఇప్పుడు 60 బస్సులు ఉన్నాయని.. ఇంకో 20 బస్సులు కావాలని సూచించారు.

# పెండింగ్ లో ఉన్న స్లాబ్ నిర్మాణాన్ని చేయించడం ఆనందంగా ఉంది





అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్

**అడ్డగుట్ట, జూలై 12, (పీపుల్స్ న్యూస్ ) :** రెండున్నర దశాబ్దాలపైగా పెండింగ్ లో ఉన్న స్లాబ్ నిర్మాణాన్ని తమ చేతుల మీదుగా చేయిస్తుండడం ఎంతో ఆనందంగా ఉందని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్ సమీపంలో ఉన్న ఎల్లమ్మ గుడి నూతన స్లాబ్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ తన సొంత నిధులతో చేపట్టడం జరుగుతుంది. గత 25 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఆలయ స్లాబ్ నిర్మాణ విషయమై కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి ప్రత్యేక చొరవ తీసుకొని సొంత నిధులతో నూతన స్లాబ్ నిర్మాణాన్ని వేయిస్తున్నారు. ఆలయ అవసరాన్ని తెలుసుకొని స్లాబు నిర్మాణానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సొంత నిధులతో నిర్మాణాన్ని చేపడుతున్న కార్పొరేటర్ కు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మల్లేష్, బాబు, రమేష్, చంద్రయ్య, ఐలయ్య, బిక్షపతి, దేవేందర్, జహంగీర్, శ్రీకాంత్ ,కృపానంద్, పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో దారుణం యువకుడిపై కత్తితో దాడి



**హైదరాబాద్:** భాగ్యనగరంలోని ఐటీ కారిడార్‌లో ఓ యువకుడిపై దుండగులు కత్తితో దాడి చేశారు. ఈ దాడిలో యువకుడికి బలమైన గాయాలయ్యాయి. హైదరాబాద్‌లో చదువుకునేందుకు సోమాలియా నుంచి వచ్చిన అహ్మద్(25)పై దుండగులు కత్తితో దాడి చేశారు. అహ్మద్‌తో పాటు సోమాలియా నుంచి యూనిస్ అబ్ది కరీం హసన్(22) వచ్చారు. మాసబ్ ట్యాంక్‌లో నివాసం ఉంటూ హిమాయత్ నగర్‌లోని ఓ కాలేజీలో అహ్మద్ బీసీఏ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల(జులై) 8వ తేదీన మాసబ్ ట్యాంక్ నుంచి ఐటీ కారిడార్‌కు ఇద్దరు సోమాలియా యువకులు ఓ పని నిమిత్తం బైక్‌పై వెళ్లారు. ఐకియా వద్ద అర్ధరాత్రి 2 గంటల ప్రాంతలో యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో పక్కనే మరో బైక్‌పై వెళ్తున్న గుర్తు తెలియని యువకులతో అహ్మద్, కరీం హసన్ ఘర్షణ పడ్డారు.మరో ఇద్దరు స్నేహితులను గుర్తుతెలియని ఆ ఇద్దరు యువకులు అక్కడికి పిలిపించారు. ఈ క్రమంలో సోమాలియా యువకులపై గుర్తు తెలియని యువకులు దాడికి పాల్పడ్డారు. గుర్తుతెలియని యువకుల్లో ఓ యువకుడు తన వెంట తెచ్చుకున్న కత్తితో సోమాలియా విద్యార్థి అహ్మద్ కడుపులో పొడిచి పరారయ్యాడు. అహ్మద్‌కు తీవ్ర గాయం కావడంతో చికిత్స నిమిత్తం పక్కనే ఉన్న మెడికవర్ హాస్పిటల్‌కి తరలించారు. శస్త్రచికిత్స అనంతరం బాధితుడు అహ్మద్ కోలుకుంటున్నాడు. స్నేహితుడు యూనిస్ ఫిర్యాదుతో రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. దాడికి పాల్పడ్డ ప్రధాన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాడికి పాల్పడ్డ మరో ముగ్గురు యువకుల కోసం పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు. నిందితుల బైక్ నెంబర్లు కనిపించకపోవడంతో ఐటీ కారిడార్‌లోని సీసీ కెమెరాలని పోలీసులు పరిశీలిస్తున్నారు.

# తులం బంగారం హామీ ఏమైందో చెప్పాలి

**- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే కృష్ణారావు**



మహేశ్వరి శ్రీహరి, తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు


**హైదరాబాద్:** అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావువిమర్శించారు. ఆడపిల్లల పెళ్లికి రూ.లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైనట్టు ఆయన ప్రశ్నించారు. శుక్రవారం బాలానగర్ తహసీల్దార్ కార్యాలయంలో 56 మంది లబ్ధిదారులకు షాదిముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ఆడపిల్లల పెళ్లికి రూ. 1.16,000 అందించారన్నారు. కార్యక్రమంలో బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బేగంపేట కార్పొరేటర్ పాల్గొన్నారు.బోనాల చెక్కుల పంపిణీ..బేగంపేట డివిజన్‌లోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాల చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఉత్సవాలను అత్యంత వైభవంగా జరిపించాలని సూచించారు. అనంతరం శ్యామ్‌లాల్ బిల్డింగ్ సమీపంలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహే శ్వరి శ్రీహరి, డివిజన్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల వాయిదాకే బీసీలకు రిజర్వేషన్ డ్రామా : మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**నల్గొండ జిల్లా వరకొండ, జూలై 12 :** స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసేందుకే బీసీలకు రిజర్వేషన్ డ్రామా అని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. బీసీ ఉప కులాల వర్గీకరణ ఊసే లేదన్నారు. ఎంబీసీలకు మంత్రి వర్గంలో స్థానం ఏమైందని ప్రశ్నించారు. గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదన్నారు.తెలంగాణలో ఇప్పటికే 56 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద నెపం నెట్టేస్తూ బీసీలను మోసం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట నాటకం ఆడుతూ పాలాభిషేకాలు చేసుకోవడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ ముక్కమల్ల బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, ఆర్వపల్లి సరిత నరసింహ, గాజుల ఆంజనేయులు, మాధవరం జనార్దన్ రావు, నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రాయినబోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్, అరెకంటి రాములు, కేతావత్ శంకర్ నాయక్, ఎర్ర యాదగిరి,సత్యనారాయణ, కడారి సైదులు, గోసుల శివ, కర్నాటి రవి, శిమర్ల కృష్ణ, రమావత్ తులసిరామ్, గుండాల వెంకట్, ఆడారపు హరికృష్ణ, మైనంపల్లి ప్రవీణ్, శ్రీశైలం, వడ్త్య గణేశ్, నార్య నాయక్ పాల్గొన్నారు.

# లీసెర్చ్ సెంటర్ ప్రాంగణంలో చిరుతల కలకలం



**రంగారెడ్డి,జులై 12:** జిల్లాలోని బాలాపూర్‌లో చిరుతల సంచారంకలకలం రేపుతోంది. బాలాపూర్ రీసెర్చ్ సెంటర్ ఇమారత్ ఆర్సీఐ ప్రాంగణంలో రెండు చిరుత పులులను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. దీంతో చిరుతల కోసం ఆర్సీఐ అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు ఫారెస్ట్ అధికారులు. చిరుతలను బంధించేందుకు బోన్లను ఏర్పాటు చేశారు. రెండు రోజుల క్రితం ఓ శునకాన్ని చిరుతలు చంపడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.రెండు రోజుల క్రితం ఆర్సీఐ ప్రాంగణంలో రెండు చిరుత పులులు సంచరించడాన్ని అక్కడి వాచ్మెన్ గుర్తించి వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో రక్షణశాఖ అధికారులు అప్రమత్తమై అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకున్న ఫారెస్ట్ అధికారులు ఆర్సీఐ పరిసర ప్రాంతాల్లో రెండు చిరుతల కోసం బోన్లు ఏర్పాటు చేశారు. అయితే ముందు వీటిని వన్యప్రాణాలుగా అంతా భావించారు. కానీ ఆర్సీఐ ప్రాంగణంలో ఓ శునకం మృతి చెంది కనిపించింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు అటవీశాఖ అధికారులు సమాచారం అందించగా.. వారు అక్కడకు చేరుకుని పాద ముద్రలను , సీసీ ఫుటేజ్‌లను పరిశీలించగా అవి రెండు చిరుత పులులుగా నిర్ధారణకు వచ్చారు. దీంతో ఆర్సీఐ ప్రాంగణంలో హైఅలర్ట్ ప్రకటించారు. బాలాపూర్ పోలీసులు కూడా స్థానికంగా ఉన్న ప్రజలను అలర్ట్ చేశారు. ఆర్‌సీఐ ప్రాంగణంలో రెండు చిరుత పులులు తిరుగుతున్నాయన్న సమాచారంతో డిఫెన్స్ ల్యాబ్ స్కూల్ ప్రిన్సిపల్ శుక్రవారం తల్లిదండ్రులకు హెచ్చరికలు జారీ చేశారు. పిల్లలను ఒంటరిగా బయటికి పంపవద్దని, మేనేజ్‌మెంట్ సూచనల మేరకు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. బాలపూర్ పోలీసులు సైతం అప్రమత్తమై, సంచరిస్తున్న జంతువులు ఏంటో స్పష్టంగా తెలిసే వరకు సిబ్బంది, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చిరుతల సంచారంతో డిఫెన్స్ రీసెర్చ్ స్కూల్‌కు ప్రిన్సిపాల్ సెలవులు ప్రకటించారు. ఎవరైనా బయటకు వచ్చేటప్పుడు ఒంటరిగా రావొద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దంటూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు చిరుతల కోసం అటవీశాఖ అధికారులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.మరోవైపు నిజామాబాద్ జిల్లాలో పెద్ద పులి సంచారం కలకలం రేపింది. సిరికొండ రేంజ్ పరిధిలో పెద్ద పులి సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. తాటిపల్లి, జనిగ్యాల బీట్ పరిధిలో మల్లంకుంట వద్ద పులి పాదముద్రలను గుర్తించి మగ పెద్దపులిగా గుర్తించారు. ఐదు నెలల క్రితం చెన్నూరావు అటవీ ప్రాంతం నుంచి జగిత్యాల జిల్లా కోడిమ్యాల మీదుగా సిరికొండ పరిధిలోకి వచ్చినట్లు రేంజ్ ఎఫ్‌ఆర్‌వో రవీందర్ తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల సరిహద్దు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

## వర్షాకాలంలో అంతే సంగతి.. ఆదివాసీలు వాగు దాటాలంటే ప్రాణాలకు తెగించాల్సిందే



**నార్నూర్ :** వర్షాకాలం వస్తే చాలు వంతెనలేని ఆదివాసుల గ్రామాలుబాహ్య ప్రపంచానికి దూరంగా ఉండవలసిన పరిస్థితి నెలకొంటుంది. స్వతంత్రం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్న గిరిజన గ్రామాలకు కనీస రోడ్లు , వంతెనను లేక అవస్థలు పడుతున్న పట్టించుకునే నాథులే కరువయ్యారు. గ్రామాలకు రోడ్లు వంతెనలు నిర్మించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు వాపోతున్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న తమ గ్రామాల సమస్యలు తీర్చడం లేదంటూ మొరపెట్టుకుంటున్నారు, వర్షాలు కురిసేటప్పుడు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండవలసి వస్తుందన్నారు. ఓట్ల కోసం అది చేస్తాం.. ఇది చేస్తాం అని చెప్పేవాళ్లు గెలిచాక తమ గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని వాపోతున్నారు. గతంలో కూడా వంతెనలు నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు పంపించిన కాగితాలకి పరిమితమవుతున్నాయి.

# వరంగల్ ఎంజీఎంలో విస్మయకర ఘటన చనిపోయాడనుకున్న వ్యక్తి బతికే ఉన్నాడు




**వరంగల్ :** ఎంజీఎం ఆసుపత్రి అవుట్‌పోస్టు పోలీసుల నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఒక సంఘటన తీవ్ర గందరగోళానికి, ఆశ్చర్యానికి దారితీసింది. ఒకరి మృతదేహాన్ని మరొకరికి అప్పగించిన ఘటనలో చనిపోయాడనుకున్న వ్యక్తి బతికే ఉన్నాడని తెలిసి అంతా అవాక్కయ్యారు.అసలేం జరిగింది?మైలారం గ్రామానికి చెందిన గోక కుమారస్వామి (50) చాలా కాలం క్రితం ముంబై వెళ్లి, అక్కడే రమ అనే యువతిని వివాహం చేసుకున్నారు. వారికి ఒక కుమార్తె కూడా ఉంది. సుమారు 20 ఏళ్ల క్రితం విభేదాల కారణంగా దంపతులు విడిపోయారు. రమ మైలారంలో నివసిస్తుండగా.. కుమారస్వామి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నారు. మూడు రోజుల క్రితం తొర్రూరులోని బజాజ్ షోరూం సమీపంలో ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా.. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు 108 అంబులెన్స్ సహాయంతో ఆ వ్యక్తిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఆ వ్యక్తి మృతి చెందాడు.ఈ సమాచారాన్ని తొర్రూరు పోలీసులు కుమారస్వామి బంధువులకు తెలిపారు. మృతుడు కుమారస్వామి అని భావించి ఆయన భార్య రమ, ఇతర కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి వచ్చారు. తొర్రూరు పోలీసులు శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని వారికి అప్పగించారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లి దహన సంస్కారాలకు ఏర్పాట్లు చేస్తుండగా ఊహించని ట్విస్ట్ చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు మృతదేహాన్ని పరిశీలించగా.. అది తమవారిది కాదని గుర్తించారు. ముఖ్యంగా, కుమారస్వామి చేతిపై 'శ్రీ' అనే పచ్చబొట్టు ఉండేది, అది ఈ మృతదేహంపై లేకపోవడాన్ని గమనించారు. దీంతో వారు షాకయ్యారు. వెంటనే అదే వాహనంలో మృతదేహాన్ని తిరిగి ఎంజీఎం మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యులు అక్కడి సిబ్బందిని ప్రశ్నించగా శనివారం రమ్మని చెప్పడంతో వెనుదిరిగారు. అయితే, అసలు ట్విస్ట్ ఇక్కడే ఉంది. చనిపోయాడనుకున్న గోక కుమారస్వామి బతికే ఉన్నారని.. ప్రస్తుతం ఎంజీఎం ఆసుపత్రిలోని ఐడీ వార్డులో చికిత్స పొందుతున్నారని తెలిసింది. ఈవిషయం తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు అందరూ అవాక్కయ్యారు. పోలీసుల తప్పిదం కారణంగా మృతదేహం తారుమారైందని తెలిసింది. అయితే అసలు చనిపోయిన వ్యక్తి ఎవరో, అపస్మారక స్థితిలో ఆసుపత్రికి తరలించబడిన అసలైన కుమారస్వామి ఎలా ఉన్నాడో అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటన ఎంజీఎం ఆసుపత్రిలో శవాల నిర్వహణలో, పోలీసుల నిర్లక్ష్యంలో ఉన్న లోపాలను స్పష్టం చేసింది. ఇలాంటి పొరపాట్లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


## 'పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి'

**చర్లపల్లి, జూలై 12 :** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, సప్పడి శ్రీనివాస్‌రెడ్డిలు పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ వీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన జ్యోతికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.

# తిరుమల వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్ స్పెషల్ ట్రైన్ సేవలు పొడిగింపు

**హైదరాబాద్:** తెలంగాణ నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు తీపి కబురు. చర్లపల్లి- తిరుపతి- చర్లపల్లి (07017 / 07018) ప్రత్యేక ట్రైన్ సేవలను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు పొడిగించారు. ఈ ట్రైన్ ఆగస్టు నెలాఖరు వరకు నడుస్తుందని చెప్పారు. వాస్తవానికి ఈ రైలు సేవలను జులై నెలాఖరు వరకు మాత్రమే నడపాలని ముందుగా నిర్ణయించారు. అయితే, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ప్రత్యేక రైలు భక్తులకు, సాధారణ ప్రయాణికులకు తిరుపతి యాత్రను మరింత సులభతరం చేస్తోంది. దీని ద్వారా చర్లపల్లితో పాటు పలు ప్రాంతాల నుంచి ప్రజలు నేరుగా తిరుపతికి చేరుకోవచ్చు. ఈ రైలు మార్గమధ్యంలో పలు ముఖ్యమైన స్టేషన్లలో ఆగుతుంది. తెలంగాణలోని మల్కాజిగిరి, కాచిగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, ఏపీలోని కర్నూల్ సిటీ, డోన్, గూటీ, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది.ఇక చర్లపల్లి హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న ఒక ముఖ్యమైన రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చెందుతోంది. ప్రధాన రైల్వే స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాన్ని అందించడానికి ఇక్కడ నుండి పలు ప్రత్యేక రైళ్లను అధికారులు నడుపుతున్నారు. తిరుపతికి నడుస్తున్న ప్రత్యేక రైలుతో పాటు, పండుగలు, ప్రత్యేక సందర్భాలలో లేదా రద్దీ ఎక్కువగా ఉండే మార్గాలలో చర్లపల్లె నుండి వివిధ ప్రాంతాలకు అదనపు రైళ్లు నడపబడుతున్నాయి. ప్రస్తుతం చర్లపల్లె నుండి నడుస్తున్న కొన్ని ముఖ్యమైన ప్రత్యేక రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి.చర్లపల్లె- కాకినాడ పోర్ట్/ నర్సాపూర్ ట్రైన్ నడుపుతున్నారు. గోదావరి జిల్లాల వైపు ప్రయాణించే వారికి సౌకర్యంగా ఉంటుంది. చర్లపల్లె- సికింద్రాబాద్/ నాందేడ్ ట్రైన్ ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర వైపు వెళ్లే వారికి ప్రత్యామ్నాయంగా ఉంటుంది. వేసవి సెలవులు, పండుగల సమయంలో ప్రముఖ పర్యాటక కేంద్రాలకు కూడా చర్లపల్లి నుంచి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు.

## స్వామి వారిది విశిష్ట రూపం కలెక్టర్ స్నేహ శబరీష్



**ములుగు ప్రతినిధి జూలై 12 (పీపుల్స్ న్యూస్):** మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల శ్రీలక్ష్మీనృసింహ స్వామి వారిది నిలువెత్తు మానవాకృతిలో ఉన్న 8 అడుగుల విశిష్ట రూపమని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ లు అన్నారు. శనివారం కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న శబరీష్ దంపతులకు దేవాదాయ ధర్మదాయశాఖ అధికారులు,ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి గర్భాలయంలోని లక్ష్మీనృసింహా స్వామికి గొత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి విశిష్టత, ఆలయ పూరాణం గురించి వివరించారు. అనంతరం శేష వస్త్రాలతో సన్మానించిన అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తిరునగరి వెంకట రంగ సూరి, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు యరంగారి సురేష్,అర్చకులు పవన్కుమారాచార్యులు,రాజీవ్ నాగశర్మ,సిబ్బంది శేషు, అజయ్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ న్యాయ వ్యవస్థను సరిచేయాల్సి ఉంది : సీజేఐ బీఆర్ గవాయ్



**హైదరాబాద్ :** భారతీయ న్యాయ వ్యవస్థ చాలా భిన్నమైన సవాళ్లను ఎదుర్కొంటున్నదని, దాన్ని సరి చేయాల్సిన అవసరం ఉందని సీజేఐ బీఆర్ గవాయ్ తెలిపారు. హైదరాబాద్ లోని నల్సార్ యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల ఆధారంగా వెళ్లాలని, కుటుంబంపై ఆర్థిక భారం మోపకుండా ఉండాలని ఆయన సూచన చేశారు. మన భారతీయ న్యాయ వ్యవస్థను సమూలంగా మార్చాల్సిన అవసరం ఉందని, ఆ సవాళ్లకు తగినట్లు పౌరులు రాణిస్తారని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.మన దేశం, న్యాయ వ్యవస్థ.. రెండూ భిన్నమైన సవాళ్లను ఎదుర్కొంటున్నాయని, కొన్ని కేసుల్లో విచారణ దశాబ్దాల పాటు సాగుతుందని, కొన్నేళ్లు జైలు జీవితం అనుభవించిన తర్వాత వాళ్లు నిర్దోషులని కొన్ని కేసుల్లో తేలుతున్నాయని తెలిపారు. మన వద్ద ఉన్న ఉత్తమ టాలెంట్ ఆ సమస్యలను తీర్చుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. పాస్ అవుట్ అవుతున్న గ్రాడ్యుయేట్లు సమగ్రతపై దృష్టి పెట్టాలన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు పీఎస్ నర్సింహా, తెలంగాణ సీజే సుజోయ్ పాల్ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.

## చెన్నైలో శ్రీకాళహస్తికి యువకుడు హత్య

## జనసేన ఇన్‌చార్జ్ వినుత దంపతులు అరెస్ట్



**తిరుపతి జిల్లా** శ్రీకాళహస్తికి చెందిన యువకుడి హత్య చెన్నైలో కలకలం రేపింది. చెన్నైలోని కూవంనదిలో లభించిన శ్రీకాళహస్తి యువకుడి మృతదేహంపై ఆరా తీసిన పోలీసులు జనసేన నేతల హస్తం ఉన్నట్లు గుర్తించారు. శ్రీకాళహస్తి మండలం బక్కిసంపాలెం చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు అనే యువకుడిగా గుర్తించిన తమిళనాడు పోలీసులు. శ్రీకాళహస్తి జనసేన ఇన్చార్జ్ కోటా వినూత వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్న రాయుడుగా తేల్చారు. గత కొన్నేళ్లుగా జనసేన ఇన్‌ఛార్జ్ కోటా వినూత, ఆమె భర్త చంద్రబాబు వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్న రాయుడు ప్రవర్తన బాగా లేకపోవడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ మేరకు గత జూన్ 21 నుంచి డ్రైవర్ రాయుడును విధుల నుంచి తొలగించినట్లు వినూత దంపతులు సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టారు. ఈ నేపథ్యంలోనే రాయుడు అదృశ్యం అయ్యాడు.ఆ తర్వాత చెన్నైలో రాయుడు డెడ్ బాడీ వెలుగు చూసింది. ఈ కేసులో అనుమానితులుగా 5 మంది నిందితులను అదుపులో తీసుకున్న పోలీసులు చెన్నై మింట్ పరిధిలోని సెవెల్ హిల్స్ పీఎస్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వినూత, ఆమె భర్త చంద్రబాబు ఉన్నారు. ఈనెల 8న చెన్నైలోని కూవంనది ఫోర్త్ క్రాస్‌లోని ఎంఎస్ నగర్ హౌసింగ్ బోర్డు వెనుక రాయుడు డెడ్‌బాడీని పడేసిన నిందితులను సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించారు. హత్య జరిగినట్లు భావించారు. నిందితుల్లో శ్రీకాళహస్తికి చెందిన శివకుమార్, గోపి, దాసర్‌లు కూడా ఉన్నారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్న పోలీసులు.. నిందితులను శ్రీకాళహస్తి తీసుకొచ్చి విచారిస్తున్నారు.పార్టీ నుంచి బహిష్కరించిన జనసేన..తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి జనసేన ఇంచార్జ్ వినూత కోటపై వేటు పడింది. జనసేన పార్టీ నుంచి బహిష్కరిస్తూ అధిష్టానం లేఖ విడుదల చేసింది. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా, పార్టీ విధివిధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నట్టు లేఖలో పేర్కొన్న జనసేన అధిష్టానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. చెన్నైలో జరిగిన హత్య కేసు వినూతపై నమోదు కావడంతో హై కమాండ్ చర్యలు చేపట్టింది.

## ప్రపంచ పోలీసు క్రీడల్లో పతకాలు సాధించిన వీజీవోలకు టీటీడీ చైర్మన్ అభినందన



**తిరుమల :** ఇటీవల అమెరికాలో జరిగిన ప్రపంచ పోలీసు క్రీడల్లోబంగారు, కాంస్య పతకాలు సాధించిన టీటీడీ వీజీవోలు సురేంద్ర, రామ్ కుమార్‌ను శనివారం తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన. ఆర్.నాయుడుఅభినందించారు. ఈ సందర్భంగా తనను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చిన విజేతలు తాము సాధించిన పతకాలను చైర్మన్‌కు చూపించారు. టీటీడీ ప్రతిష్ట మరింత పెంచేలా విజయం సాధించిన ఇరువురు భద్రతాధికారులను టీటీడీ చైర్మన్ అభినందించారు.శిలాతోరణం వరకు భక్తుల క్యూలైన్..తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 70,217 మంది భక్తులు దర్శించుకోగా 31,155 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.84 కోట్లు ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు.

## మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆసక్తికర ట్వీట్



**వైజాగ్** మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇవాళ ఆయన విజయవాడలోని సిట్ కార్యాలయానికి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే ఈ క్రమంలో మాజీ ఎంపీ చేసిన ట్వీట్ ఆసక్తికరంగా మారింది. విజయసాయిరెడ్డి 'కర్మణ్యే వాధికారస్తే' అంటూ భగవద్గీత శ్లోకాన్ని ప్రస్తావించారు. మాజీ ఎంపీ చేసిన ట్వీట్ ఆసక్తికరంగా మారింది. 'కర్మణ్యే వాధికారస్తేమాఫలేషు కదాచన!మా కర్మఫలహేతుర్భూ:మా తేసంగో?స్త్వకర్మణి! !కర్మలను ఆచరించుట యండే నీకు అధికారము కలదు కానీ వాని ఫలితముల మీద లేదు. నీవు కర్మఫలములకు కారణం కారాదు.అట్లని కర్మలను చేయుట మానరాదు(శ్రీ శ్రీ భగవద్గీత' అంటూ ట్వీట్ చేశారు.మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 179 ప్రకారం సాక్షిగా ఆయనను విచారణకు పిలిచారు. గతంలో ఏప్రిల్ 18న కూడా విజయసాయిరెడ్డి సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఈ కుంభకోణానికి సంబంధించిన ముఖ్యమైన విషయాలను వెల్లడించారు. ఇప్పుడు మరోసారి ఆయన్ను విచారణకు పిలవడం చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో కొత్త మద్యం విధానం కోసం సమావేశాలు జరిగాయి.. ఈ మేరకు ఓ విధానం రూపొందించారు. ఈ సమావేశాల్లో విజయసాయిరెడ్డి కూడా పాల్గొన్నారని సిట్ గుర్తించినట్లు తెలుస్తోంది. కొన్ని సమావేశాలు ఆయన ఇంట్లోనే జరిగాయని ఆరోపణలు ఉన్నాయట వైఎస్సార్‌సీపీలో విజయసాయిరెడ్డి కీలకంగా వ్యవహరించారు. ఆ పార్టీ నుంచి రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా అవకాశం వచ్చింది.. అయితే ఇటీవల ఆయన రాజ్యసభ ఎంపీ పదవికి, వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేశారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని.. ప్రశాంతంగా వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. ఇంతలో లిక్కర్ స్కామ్‌లో విజయసాయిరెడ్డికి సిట్ రెండుసార్లు నోటీసులు ఇచ్చింది.'జగన్ గారికి వ్యతిరేకంగా నేను తిరుపతిలో, వైజాగ్ లో మాట్లాడినట్లు కొన్ని ఊరూ పేరూ లేని పత్రికలు, టీవీ చానళ్ళు చేస్తున్న ప్రచారం నా దృష్టికి వచ్చింది. జగన్ గారికి వ్యతిరేకంగా ఆఫ్ రికార్డ్ గానీ, ఆన్ రికార్డు గానీ నేను ఎక్కడా మాట్లాడలేదు. కోటరీ వల్ల, విభేదించి పార్టీ వదిలానే కానీ, జగన్ గారికి హాని కలిగే విధంగా ప్రవర్తించడం, మాట్లాడడం జరగదు. నేను రాజకీయాల్లో లేను. ఏ రాజకీయ పార్టీతో లేదా ఏ నాయకుడితో నాకు శతృత్వం లేదు. నేను ఏ విషయం మాట్లాడదలచుకున్నా మీడియా ముందు నేరుగా నిస్సంకోచంగా మాట్లాడతా. లేదా నా అధికారిక 'ఎక్స్' ద్వారా తెలియజేస్తా. తెరవెనుక బాగోతాలు, నటనలు, ప్రస్తావనలు ఉండవు. నా పేరిట అవాస్తవాలు ప్రచారం చేయటానికి ఉబలాటపడుతున్న వారు నల్ల కోట్లు వేసుకుని ఎలక్ట్రానిక్ మీడియాలో చేస్తున్న ప్రచారాలను, చెత్త పత్రికల్లో రాస్తున్న రాతలను నమ్మవద్దని కోరుతున్నాను' అంటూ ఇటీవల విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

## వ్యక్తి మొబైల్ ఫోన్ లాక్కెళ్లిన అగంతకుడు.. బయటపడిన భార్య వివాహేతర సంబంధం



**న్యూఢిల్లీ:** ఒక వ్యక్తి రోడ్డుపై వెళ్తుండగా స్కూటీపై వచ్చిన ఇద్దరు అగంతకులు అతడి మొబైల్ ఫోన్ లాక్కెళ్లారు. ఫిర్యాదుపై దర్యాప్తు చేసిన పోలీసులు ఆ వ్యక్తి భార్యే ఈ పని చేయించినట్లు తెలుసుకుని షాక్ అయ్యారు. మరో వ్యక్తితో ఆమెకు వివాహేతర సంబంధం నేపథ్యంలో ఈ సంఘటన జరిగినట్లు నిర్ధారించారు. జూన్ 19న దక్షిణ ఢిల్లీలోని ఓల్డ్ యూకే పెయింట్ ఫ్యాక్టరీ సమీపంలో స్కూటీపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఒక వ్యక్తి మొబైల్ ఫోన్ లాక్కొని పారిపోయారు. దీంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కాగా, దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆ ప్రాంతంలోని 70 సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించారు. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరా ద్వారా ఆ స్కూటీ నంబర్ తెలుసుకున్నారు. దర్యాగంజ్‌లో రెంట్‌కు తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. దీంతో ఆధార్‌కార్డు, మొబైల్ నంబర్ ఆధారంగా ఆ స్కూటీని అద్దెకు తీసుకున్న వ్యక్తిని గుర్తించారు. రాజస్థాన్‌లోని బార్మర్ జిల్లా బలోత్రాకు చేరుకున్న ఢిల్లీ పోలీసులు నిందితుల్లో ఒకడైన అంకిత్ గెహ్లాట్‌ను అరెస్టు చేశారు.మరోవైపు అంకిత్‌ను ప్రశ్నించగా ఆ వ్యక్తి భార్యనే అతడి మొబైల్ ఫోన్ చోరీ కోసం అతడ్ని హైర్ చేసిందని పోలీస్ అధికారి తెలిపారు. ఆమెకు మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఉన్నదని చెప్పారు. ఇది తెలుసుకున్న భర్త ఆమె మొబైల్‌లోని ఫొటోలను తన మొబైల్ ఫోన్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకున్నట్లు వివరించారు. ఇది గుర్తించిన భార్య, మరో వ్యక్తితో తన సంబంధం గురించి కుటుంబానికి తెలుస్తుందని భయపడిందన్నారు.కాగా, భర్త మొబైల్ ఫోన్ చోరీ చేయించి అందులో ఉన్న ఆ ఫొటోలు డిలీట్ చేయించేందుకు భార్య ప్లాన్ వేసిందని పోలీస్ అధికారి తెలిపారు. దీని కోసం అంకిత్‌ను ఆమె హైర్ చేసిందని చెప్పారు. భర్త దినచర్య, ఆఫీస్‌కు వెళ్లే సమయాలు, మార్గాల గురించి అతడికి సమాచారం ఇచ్చిందన్నారు. ఆ వ్యక్తి నుంచి లాక్కెళ్లిన మొబైల్ ఫోన్‌ను అంకిత్ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. అతడితోపాటు ఫిర్యాదు చేసిన వ్యక్తి భార్యను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు

## టీటీడీపై ఇంత బండ వేస్తారా బండి సంజయ్‌పై భూమన ఆగ్రహం



**తిరుపతి, జులై 12:** టీటీడీలో వెయ్యి మంది అన్యమత ఉద్యోగులు ఉన్నారంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడితప్పుబట్టారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో ఉన్న వెయ్యి మంది అన్యమత ఉద్యోగస్తులను తొలగించాలని బండి సంజయ్ హెచ్చరించారని.. పూర్వ అధ్యక్షుడిగా బండి సంజయ్ వ్యాఖ్యలను తాను ఆక్షేపిస్తున్నట్లు తెలిపారు. బండి సంజయ్ కామెంట్స్ శ్రీవారి ఆలయంపై దాడిలా ఉందని మండిపడ్డారు. దర్శనానికి వచ్చి దర్శనం చేసుకుని పోకుండా.. ఇంత పెద్ద బండ టీటీడీపై వేయటం సబబుగా లేదన్నారు.టీటీడీలో 22 మంది అన్యమత ఉద్యోగులను గుర్తించామని ఆరు నెలల క్రితం టీటీడీ బోర్డు ప్రకటించిందని.. కానీ ఇప్పుడు బండి సంజయ్ మాత్రం వెయ్యి మందికి పైగా ఉన్నారని చెబుతున్నారని టీటీడీ మాజీ చైర్మన్ అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యల వెనుక తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన వద్ద ఆధారాలు ఉంటే తెలపాలని భూమన సవాల్ చేశారు. దాదాపు 20 శాతం మంది అన్యమత ఉద్యోగులు టీటీడీలో ఉన్నట్లు బండి సంజయ్ వ్యాఖ్యల సారాంశమని చెప్పుకొచ్చారు.కూటమి ప్రభుత్వం బండి సంజయ్ వ్యాఖ్యలను సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. బండి సంజయ్ హెచ్చరిక చేసి 24 గంటలు అయ్యిందని.. ఇప్పటి దాకా టీటీడీ చైర్మన్, ఈఓ, ప్రభుత్వం, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కానీ దీన్ని ఖండించలేదన్నారు. వీరంతా బండి సంజయ్‌కి లొంగిపో యారా? ఆయన చెప్పింది నిజమని సమర్ధిస్తున్నారా అని నిలదీ శారు. కేంద్ర మంత్రి ఆరోపణలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. పాలక మండలిని, టీటీడీ ఉద్యోగులను తీవ్రంగా అవమానపరిచేలా బండి సంజయ్ ఉన్నాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతు సంఘంలో సభ్యత్వం కోసం రైతులు ముందుకు రావాలి : తొగుట ఎఫ్‌పీసీ చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట :** కేంద్ర ప్రభుత్వం రైతులను సంఘటితం చేసి వారి అభివృద్ధి, సంక్షేమం కోసం రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని తొగుట ఎఫ్‌పీసీ చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. వెంకట్రావుపేటలో ఏర్పాటుచేసిన రైతు సంఘం అభివృద్ధి కోసం రైతులు సహకారం అందించాలని ఆయన కోరారు. రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు విత్తనాలు అందించడం జరుగుతుందన్నారు.యూరియా కొరత ఉన్న సమయంలో కూడా ప్రభుత్వం ఎఫ్‌పీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, మూడు లారీల యూరియా రైతులకు అందించడం జరిగిందని తెలిపారు. రైతులు యూరియా డీఏపీతోపాటు ఇతర ఎరువులు విత్తనాల కోసం మన రైతు సంఘం షాప్‌లో కొనుగోలు చేయాలని ఆయన కోరారు. రైతు సంఘంలో సభ్యత్వం కోసం రైతులు ముందుకు రావాలని తొగుట మండలంలోని రైతులు రూ.2000 చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు.యూరియా వాడకం మూలంగా జరిగే నష్టం నివారించడానికి ప్రభుత్వం రాను రాను యూరియా ఉత్పత్తిని తగ్గిస్తారని, నానో యూరియాకు ప్రోత్సాహం అందిస్తారని రైతులు నానో యూరియా డీఏపీలపై అవగాహన పెంచుకోవాలన్నారు. నానో వినియోగం కోసం ఇఫ్కో వారు డ్రోన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.. నానో యూరియా, నానో డీఏపీని రైతులు వరితోపాటు మొక్కజొన్న పత్తి, కూరగాయల పంటలకు పిచికారి చేసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు.

## ఆ ఇద్దరి మాటలు జగన్ అంతరంగంలోనివే: దేవినేని



**అమరావతి, జులై 12:** 151 సీట్ల మదంతో జగన్ చేసిన దుర్మార్గాలకు 11 సీట్లతో ప్రజలు లేవకుండా చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు వ్యాఖ్యలు చేశారు. ఈరోజు (శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. చీకట్లో కన్ను కొట్టే తప్పుడు పనులు చేయబట్టే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. వైసీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి బలి చేసేందుకే గవర్నమెంట్ వచ్చాక సైలెంట్‌గా వేసెయ్యాలంటూ మాజీ మంత్రి పేర్ని నాని పిచ్చి ప్రేలాపనలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రధాన మంత్రి కార్యాలయానికి బాంబే స్టాక్‌కు దేశ విదేశాల్లో ఉన్న వైసీపీ కార్యకర్తలతో తప్పుడు మెయిల్స్ పెట్టించి పెట్టుబడులు రాకూడదని కుట్రలు చేశారని విమర్శించారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని ఆయన వెల్లడించారు.సొంత కార్యకర్త సింగయ్యను కారుతో తొక్కించిన జగన్ రెడ్డి తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి సింగయ్య భార్యను బెదిరించి తప్పుడు ప్రకటన ఇప్పించారని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టాలన్నదే జగన్ వ్యూహకర్తల పన్నాగమని ఆరోపించారు. సోదరి వరస అయ్యే మహిళా ఎమ్మెల్యే పట్ల ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఖండించకుండా జగన్ సమర్థించారన్నారు. జగన్ రెడ్డి అంతరంగంలో ఉన్న మాటలే ప్రసన్న కుమార్ రెడ్డి, పేర్ని నాని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. చంద్రయ్య గొంతు కోసినందుకే కదా ఈ దుస్థితి పట్టిందని కామెంట్స్ చేశారు.'కర్మ ఫలం అనుభవిస్తున్నామంటూ విజయసాయిరెడ్డి భగవద్గీత శ్లోకాలు బోధిస్తున్నారు. సిట్ విచారణలో నీ దగ్గర పనిచేసిన అధికారులే నీ గుట్టు విప్పుతున్నారు' అని అన్నారు. శాసనసభపై, అంబేద్కర్ రాజ్యాంగంపై గౌరవం లేకుండా ఇష్టానుసారం ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరు జగన్ రెడ్డి అని హెచ్చరించారు. పేర్ని నాని అభ్యంతరకర వ్యాఖ్యలపై పోలీస్ యంత్రాంగం సుమోటోగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర్ రావు డిమాండ్ చేశారు.

## అర్చక నిరుద్యోగులకు శుభవార్త చెప్పిన మంత్రి ఆనం



**తిరుమల, జులై 12:** తిరుమలలో టీటీడీ, దేవాదాయశాఖ సంయుక్త సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష చేశామన్నారు. గతంలో సీఎం చంద్రబాబు దగ్గర జరిగిన సమావేశంలో ఆలయాలకు సంబంధించిన కొన్ని సమస్యలు ముందుకు వచ్చాయని.. వాటిని చర్చించుకొని రండి అని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. దేవాదాయ చట్టం ప్రకారం 9 శాతం కామన్ గుడ్ ఫండ్ టీటీడీ నుంచి తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్నాయని చెప్పారు. గతంలో 5 శాతం ఉన్న దానిని 9 శాతానికి పెంచామని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న అర్చక నిరుద్యోగులుగా ఉన్న అర్చక స్వాములకు భృతి ఇవ్వాలని మేనిఫెస్టోలో ఉందన్నారు. ఆ మేరకు రాష్ట్రంలో 590 మంది వేద పండితులు నిరుద్యోగులుగా ఉన్నారని.. వారికి 3 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలోని పునర్నిర్మాణంలో ఉన్న ఆలయాలకు రూ.147 కోట్లు విడుదల కాకుండా నిలిచిపోయాయన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా మరో రూ.11 కోట్ల నిధులు మిగతా ఆలయాలకు రావాల్సి ఉందని తెలిపారు.ర్చక నిరుద్యోగులుగా ఉన్న అర్చక స్వాములకు భృతి ఇవ్వాలని మేనిఫెసో వీటన్నింటిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డు, అధికారులు చెప్పారని మంత్రి వెల్లడించారు.విజయవాడ దుర్గ గుడికి వెళ్లేందుకు మరో రోడ్డు మార్గం వేసేందుకు టీటీడీ సహకారం కావాలని కోరారు. టీటీడీలో అన్యమతస్థులు ఉండేది వాస్తవమని స్పష్టం చేశారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్థులు ఉన్నారన్న కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విచారణ కొనసాగుతోందన్నారు. టీటీడీ కాలేజీ, పాఠశాలల్లో ఉన్న 192 పోస్టులను ఒప్పంద లెక్చరర్‌లతో భర్తీ చేసేందుకు చర్చించినట్లు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తొలి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ రూటే వేరు..!

## 6 లక్షలు అందడంతో ఓపెనింగ్ కు సిద్ధం.! ?

## ఆ అధికారి అండతోనే నిర్మాణం.?




**కుత్బుల్లాపూర్ : జూలై 12 (పీపుల్స్ న్యూస్)**

అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాల్సిన పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులే... అక్రమ నిర్మాణాలకు అండదండలు వహిస్తున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. గాజుల రామారం బాటా షో రూమ్ పక్కన ఒక అక్రమ నిర్మాణం ఇందుకు ఉదాహరణగా నిలుస్తోందని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. నిర్మాణదారుడు పట్టణ ప్రణాళిక విభాగం నుండి G+2 రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని G+3 కమర్షియల్ భవనంతో పాటు ఒక భారీ సెల్లార్ను నిర్మించారు. విషయం పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులకు తెలిసినప్పటికీ ప్రయోజనం ప్రయోజనం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బాధ్యత కలిగిన అధికారులే ఇలా వ్యవహరిస్తే అక్రమ నిర్మాణాలను కట్టడి చేసే వాళ్ళు ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

దండలతోనే నేడు ఆక్రమ నిర్మాణం పూర్తిచేసుకుని అద్దెకు సైతం అందజేసినట్లు తెలుస్తోంది. అక్రమ నిర్మాణాలపై ఇన్ని ఫిర్యాదులు వచ్చినప్పటికీ కనీసం ఒక్కరోజు కూడా నిర్మాణ పనులను సదరు పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు నిలిపివేయలేక పోయారు. అక్షరాల ఆరు లక్షల రూపాయలు అధికారులకు అందాయని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిని నిజం చేస్తూ నేడు ఆ నిర్మాణం పూర్తి చేసుకోవడం ఉదాహరణగా మారిందని ప్రజలు పేర్కొంటున్నారు.

**నూతన అధికారిపై భారం..!?**

పట్టణ ప్రణాళిక విభాగంలో ఎసిపి గా నూతన బాధితులు తీసుకున్న అధికారినిపై మరింత భారం పడనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కిందిస్థాయిలో పనిచేస్తున్న సెక్షన్ అధికారులు, చైర్మన్లు, వారి




**అధికారుల డైరెక్షన్లోనే నిర్మాణం..!**

అక్రమ నిర్మాణాలు జరుగుతున్న భవన యజమానులతో పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు కుమ్మక్కై అండగా నిలుస్తున్నట్లు స్పష్టమైన ఆధారాలు కనబడుతున్నాయి. పట్టణ ప్రణాళిక విభాగపు అధికారుల డైరెక్షన్లోనే నిర్మాణాలు జరుగుతున్నాయనడానికి ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. ప్లాట్ నెంబర్ 128 బాట షో రూమ్ పక్కన జరుగుతున్న అక్రమ నిర్మాణానికి సైతం ఓ అధికారి పూర్తిస్థాయిలో సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన అండ

కిందిస్థాయి సిబ్బంది పై క్షేత్రస్థాయిలో అనేక విమర్శలు ఉన్నాయి. ఇక నూతనంగా వచ్చిన పట్టణ ప్రణాళిక విభాగపు అధికారిని వారిని ఎలా కట్టడం చేస్తారో ముమ్ముందు తెలుస్తోంది. గత అధికారులు లాగా కాకుండా అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపి ప్రభుత్వ ఖజానాను రెట్టింపుకు ప్రయత్నించాలని పలువురు కోరుతున్నారు. ఇక 128 ఫ్లాట్ నెంబర్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత నూతనంగా వచ్చిన పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులపైనే ఉందన్న విషయం ప్రజలు గుర్తు చేస్తున్నారు.


# కొత్తచెరువులో...
# కొత్త నిర్మాణాలు.!

- కూల్చిన చోట తిరిగి నిర్మాణం..!
- ఫుల్ ట్యాంక్ లెవెల్ లో నిర్మాణాలు.
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు.
- కొత్త చెరువులో... కొత్త పట్టణాలు..



**కుత్బుల్లాపూర్ : జూలై 12 (పీపుల్స్ న్యూస్)** మల్లంపేట కొత్తచెరువులో కొందరు అక్రమంగా గదులను నిర్మిస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. కొందరు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి వాటికి తలా తోకాలేని డాక్యుమెంట్లను తయారు చేసి యదేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు రెవెన్యూ అధికారుల హస్తముందునే ప్రచారం జరుగుతుండగా.. దీనికి బలమిచ్చేలా అక్కడ నిర్మాణం జరుగుతున్న అక్రమ నిర్మాణం పై చర్యలు లేకపోవడమే ఇందుకు ఉదాహరణగా నిలుస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు. చెరువులను కుంటలను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులతో పాటు, నూతనంగా రాష్ట్రంలో ఏర్పడిన హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉందని, కానీ వారు మాత్రం ఇటువైపు ఎందుకు దృష్టి సారించి లేకపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.








**అక్రమ గదులను కూల్చిన చోట తిరిగి నిర్మాణం..!?**

మల్లంపేట ప్రభుత్వ పాఠశాలకు సమీపంలో ఓ వ్యక్తి గతంలో పదుల సంఖ్యలో అక్రమ గదులను నిర్మించారు. అప్పుడు స్థానికుల నుండి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందడంతో అప్పటికప్పుడు స్పందించిన రెవెన్యూ అధికారులు హుటాహుటిన అక్రమ నిర్మాణాలు దగ్గరకు చేరుకొని వాటిని నేలమట్టం చేశారు. అనంతరం కొన్ని నెలలపాటు సైలెంట్ గా ఉన్న సదరు వ్యక్తి ఇటీవల భావన నిర్మాణ సామాగ్రిని పెద్ద మొత్తంలో అక్కడకు చేర్చి అక్రమ గదులను నిర్మిస్తున్నట్లు ప్రజలు చేరుకుంటున్నారు. అధికారులు ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టి చర్య తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు .

**అక్రమార్కులపై కేసులు ఉండవా..!?**

ప్రభుత్వ స్థలాలను, చెరువులను కుంటలను కబ్జా చేసి అక్రమ గదులు నిర్మిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రజలను డిమాండ్ వినిపిస్తుంది. ప్రభుత్వ ఆస్తులు అంటే... అవి భావితర పౌరుల ఆస్తులు లేనని ప్రజలు హెచ్చరిస్తున్నారు. రానున్న తరాలకు ప్రభుత్వ భూములు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నందున వాటిని కబ్జా చేసి కోట్లు గడిస్తున్న కబ్జారాయుళ్లపై కేసులో నమోదు చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలను పూర్తిగా కట్టడం చేస్తే బాధ్యత హైడ్రా, రెవెన్యూ అధికారులపైనే ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కొత్త చెరువులో జరుగుతున్న కొత్త నిర్మాణాలపై అధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలని కోరిన ఎస్ కే గిరి



**హొళగుందా :** హొళగుంద మండల కేంద్రం లో వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు యస్ కె గిరి, మండల కన్వీనర్ షఫీ ఉల్లా మాట్లాడుతూ సోమవారం జరిగే మండల వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా లిఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి హాజరు అవ్వతారు. కావున వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోని విజయవంతం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో చంద్ర, సురేష్, ఈరన్న, వెంకటేష్ పాల్గొన్నారు

## ఈనెల 28న తరిమెల నాగిరెడ్డి 49వ వర్ధంతి జయప్రదం చేయండి సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ



**అనంతపురం :** సింగనమల మండల కేంద్రంలో రామాలయం దగ్గర సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి 49వ వర్ధంతి సందర్భంగా కరపత్రాలు విడుదల చేయడం జరిగింది ఈనెల 28వ తేదీన తరిమెల రెడ్డివర్ధంతి సింగనమల మండలంలో రామాలయం వద్ద సభ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా రామాలయం నుండి సింగనమలలో ఊరేగింపు ఉదయమున 10 గంటలకు జరుగును ప్రజలు ప్రజాస్వామికవాదులు మేధావులు జిల్లాలోని ప్రజలందరూ పాల్గొని వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో కామ్రేడ్ నాగరాజు జిల్లా అధికార ప్రతినిధి సిపిఐ ఎంఎల్ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ అఖిల భారత రైతు కూలీ సంఘం సింగనమల మండలం జిల్లా కమిటీ సభ్యుడు తరిమెల రామాంజనేయులు పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరినారప్ప సింగనమల మండలం మండల కమిటీ లక్ష్మి రంగయ్య శ్రీరాములు స్వరనాగప్ప సూర్యనారాయణ దైవత్వం శంకర మరియు పట్టణ పేదల సంఘం టౌన్ కమిటీ సభ్యుడు కటారి రాజు తదితరులు పాల్గొన్నారు కరిమెల నాగిరెడ్డి ఆశయ సాధన కోసం ముందుకుది సింగనమల మండలం కమిటీ

## జై భీమ్ రావ్ భారత పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామప్ప నాయకుని కలిసిన మన్నెల నాగేంద్ర



**అనంతపురం :**జైభీమ్ రావ్ భారత పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రామప్ప నాయక్ ని రాప్తాడు నియోజకవర్గం ఇంచార్జ్ మన్నెల నాగేంద్ర మర్యాద పూర్వకంగా కలిశారుఈ సందర్భంగా, మన్నెల నాగేంద్ర మాట్లాడుతూ.రామప్ప నాయక్‌కు శుభాకాంక్షలు తెలియ జేశారు. పార్టీ బలోపేతానికి మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి ఇరువురు నాయకులు చర్చించారు.రాప్తాడు నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను విస్తరించడం, సభ్యత్వ నమోదును వేగవంతం చేయడం అలాగే రాబోయే ఎన్నికలలో పార్టీ విజయం కోసం చేపట్టా ల్సిన వ్యూహాలపై వారు ప్రధానంగా దృష్టి సారించారు.రామప్ప నాయక్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జిల్లాలో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అల్లూరి: 64 పీహెచ్సీలో 30 మంది వైద్యాధికారులు నియామకం



**అల్లూరి :** అల్లూరి జిల్లా పరిధిలోని 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీ ఉన్న 30 మంది వైద్యాధికారులను ప్రభుత్వం నియమించిందని డి ఎం హెచ్ ఓ డాక్టర్ టి విశ్వేశ్వర నాయుడు తెలిపారు. జిల్లా పరిధిలో నేడు పదిమంది వైద్యాధికారులు డిఎంహెచ్ఓ కార్యాల యానికి పోస్టింగ్ ఆర్డర్ తో వచ్చి రిపోర్టు చేయగా మూమెంట్ ఆర్డర్ అందజేశామ న్నారు. వారికి కేటాయించిన పి హెచ్ సి లో విధుల్లో చేరారని చెప్పారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### కర్నూలు నగరపాలక కమిషనర్ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు :** నగరంలో వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు, 5వ శానిటేషన్ డివిజన్ కార్యాలయం, గడియారం ఆసుపత్రి, పాత తుంగభద్ర పంప్ హౌస్, వాహనాల మరమ్మత్తుల షెడ్, గార్గేయపురం డంప్ యార్డులో బయోమైనింగ్, శునకాల సంతాన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా పనులను ఏయే దశలో ఉన్నాయని, వాటి పురోగతిపై ఆరా తీశారు. పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని, అభివృద్ధి పనుల్లో జాప్యం తగదని సూచించారు. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులు, బయో మైనింగ్, శునకాల సంతాన నియంత్రణ ఆపరేషన్లు మరింత వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ హెరాల్డ్ కేసులో గాంధీ కుటుంబం

దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు సామ్ పిత్రేడా, సుమన్ దూబే లాంటి పలువురు కాంగ్రెస్ నాయకులను కూడా వెంటాడుతున్న నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రిక కేసు నేడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ/చార్జిషీట్ దాఖలతో, కోర్టు కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. 2013లో బిజెపీ నాయకుడు సుబ్రహ్మణ్యన్ స్వామి దాఖల చేసిన పిటీషన్‌లో గాంధీ కుటుంబం నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను కొనుగోలు చేయడంలో మోసం, నిధుల దుర్వినియోగం జరిగిందనే ఆరోపణలతో నేడు న్యాయస్థానంలో ఈ కేసు తార స్థాయికి చేరడం చూస్తున్నాం. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను ప్రచురణ కర్తలైన "ది అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజెఎల్)"ను కొనుగోలు చేసి, "యంగ్ ఇండియా లిమిటెడ్(వైఐఎల్)" అనే కంపెనీ ద్వారా అందులో 86 శాతం వరకు గాంధీ కుటుంబం వాటాలు పొందిన్నట్లు స్వామి ఆరోపించారు.

**అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజెఎల్) అంటే**

నాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవహర్ లాల్ నెహ్రూ చొరవతో 1937లో కంపెనీల చట్టం కింద "అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్" లేదా "ఏజెఎల్" అనబడే పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ స్థాపన జరిగింది. "నేషనల్ హెరాల్డ్" అనే ఆంగ్ల పత్రికతో పాటు "నవజీవన్" అనే హిందీ పత్రిక, "క్వామి ఆవాజ్" అనే ఉర్దూ పత్రికల ప్రచురణ జరిగేది. నాటి స్వాతంత్ర్య సమరయోధులు 5,000 మంది వాటాదారులు కాగా ప్రధాన దాతగా నెహ్రూ నిలిచారు. నాటి స్వాతంత్ర్య పోరాటానికి ఊతం ఇచ్చే విధంగా వార్తాపత్రికలను ప్రచురించడమనే ప్రాథమిక ఉద్దేశ్యం ప్రారంభమైంది.నాడు కేంద్రంలోనూ,దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో నామమాత్రపు ధరలకు ఢిల్లీ, ముంబై, పాట్నా, పంచకుల లాంటి వందకు పైగా ప్రధాన భారత నగరాల్లో వార్తాపత్రిక పెడతామనే మిషతో వేల కోట్ల విలువైన రియల్ ఎస్టేట్ ఆస్తులను సేకరించడం జరిగింది. కాలక్రమంలో ఆర్థికంగా నష్టాలు రావడంతో ఏజెఎల్ తన వార్తా పత్రికల ప్రచురించడం నిలిపి వేసింది. దాని తర్వాత జరిగిన పరిణామాల్లో జరిగిన లావాదేవీల్లో "యంగ్ ఇండియా లిమిటెడ్ (వైఐఎల్)" సంస్థ పుట్టుకురావడం, దానికి ఆస్తులను బదిలీ చేయడంతో ఇందులో మనీలాండరింగ్ జరిగిందని కేసు నడుస్తోంది.

**యంగ్ ఇండియా లిమిటెడ్ (వైఐఎల్) అంటే**

2010 నాటికి ఏజెఎల్‌లో 1057 మంది షేర్ హోల్డర్స్ ఉన్నారు. కాంగ్రెస్ కూటమి నేతృత్వంలో 2009లో అధికారం లోకి వచ్చిన తర్వాత నవంబర్ 2010లో కంపెనీల చట్టం ద్వారా "యువశక్తితో సామాజిక లక్ష్యాలను ప్రోత్సహించడాని"కంటూ లాభాపేక్షలేని సంస్థగా "యంగ్ ఇండియా లిమిటెడ్" లేదా "వైఐఎల్" స్వచ్ఛంద సంస్థ స్థాపించబడి ఏజెఎల్‌కు చెందిన 99 శాతం షేర్లను వైఐఎల్ కొనుగోలు చేసింది. ఈ వైఐఎల్ సంస్థలో సోనియా గాంధీకి 38 శాతం, రాహుల్ గాంధీకి 38 శాతం వాటాలు ఉండగా, ఇతర కాంగ్రెస్ నాయకులకు మిగిలిన వాటాలు కలిగి ఉన్నారు. ఈ వార్తాపత్రికలను తిరిగి ప్రారంభించాలనే ప్రతిపాదనతో కాంగ్రెస్ పార్టీ నిధుల నుంచి రూ 90 కోట్లు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసింది. 2010లో కాంగ్రెస్ పార్టీ ఏజెఎల్ రుణాలను కొత్తగా స్థాపించిన గాంధీ యాజమాన్యంలోని వైఐఎల్‌కి అప్పగించింది. ఏజెఎల్ ఆస్తులపై గాంధీ కుటుంబ నియంత్రణకు వైఐఎల్‌కు అప్పగించారని ఆరోపించడం జరుగుతున్నది. కాంగ్రెస్‌కు బకాయి పడిన ఏజెఎల్‌ను కాంగ్రెస్ పార్టీ రూ 50 లక్షలు చెల్లించి 2011లో వైఐఎల్‌కు అప్పగించడం, తర్వాత నేషనల్ హెరాల్డ్ పూర్తి హక్కులను సొంతం చేసుకోవడం జరిగింది. 2010 డిసెంబర్‌లో రాహుల్ గాంధీ, 2011జనవరిలో సోనియా గాంధీలు వైఐఎల్ డైరెక్టర్లుగా బోర్డులో చేరడం జరిగింది. 2017 నాటికి వైఐఎల్‌లో సోనియాకు 38 శాతం, రాహుల్ గాంధీకి 38 శాతం, మిగిలిన 24 శాతం వాటాలను వోరా, ఫెర్నాండేజ్‌లు, ఒక్క శాతం కన్న తక్కువ వాటాలను 1,000కి పైగా వాటాదారులు కలిగి ఉన్నారు. స్వచ్ఛంద సంస్థగా ఏర్పడిన వైఐఎల్ సంస్థకు 100 శాతం పన్ను రాయితీకి కూడా అర్హత పొందింది.

**ప్రస్తుత కేసు పూర్వాపరాలు:**

లాభాపేక్షలేని సంస్థ పేరుతో నేడు ప్రైవేట్ ప్రయోజనాల కోసం ఉద్దేశపూర్వకంగా, మోసపూరితంగా వేల కోట్ల విలువైన ఆస్తులను వాటాదారులు స్వాధీనం చేసుకునట్లు సుబ్రహ్మణ్యన్ స్వామి కేసు వేయడంతో పాటు ఈడీ విచారణతో కూడా వాదిస్తున్నది. నకిలీ విరాళాలు, కోట్ల విలువైన అద్దె ఒప్పందాలు వంటి నకిలీ ఆదాయాలను సృష్టించి నల్లధనాన్ని తెల్ల ధనంగా మార్చారంటూ, మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ ఆరోపణలు చేస్తున్నది. ఏజెఎల్ ఆస్తులను వైఐఎల్‌కు బదిలీ చేయడం ప్రధానంగా రియల్ ఎస్టేట్ ఆస్తులపై నియంత్రణకు మాత్రమే జరిగిందనే ఆరోపణలను ఈడీ చేస్తున్నది. తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ మాత్రం ఈ కేసును రాజకీయ ప్రేరేపిత చర్యగా కొట్టిపారేస్తున్నది. నేటి బిజెపీ కేంద్ర ప్రభుత్వం తమ సంస్థలను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతన్నదని ప్రకటనలను కాంగ్రెస్ కుమ్మరిస్తున్నది.యంగ్ ఇండియా లిమిటెడ్ అనబడే రెండవ కంపెనీ పేరుతో నేషనల్ హెరాల్డ్‌కు చెందిన వేల కోట్ల విలువైన స్థిరాస్తులను గాంధీ కుటుంబం స్వంతం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు, అలాంటిది ఏదీ లేదని కాంగ్రెస్ పార్టీ కొట్టిపారేయడం జరుగుతున్నప్పటికీ త్వరితగతిన కోర్టులో నిజానిజాలు బయట పడాలని, ప్రభుత్వాలను అడ్డం పెట్టుకొని ఎలాంటి అక్రమ సంపాదనలకు పాల్పడవద్దని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## కామ్రేడ్ వెంగమనాయుడు వర్ధంతికి సిపిఐ పార్టీ ఘన నివాళులు



**అనంతపురం :**అనంతపురం జిల్లా యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో కామ్రేడ్ వెంగమ నాయుడు 28వ వర్ధంతిని సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. వర్ధంతి సందర్భంగా యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ సిపిఐ నాయకులతో కలిసి కామ్రేడ్ వెంగమ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద బడుగు బలహీన వర్గాలు కార్మికులు కూలీల పక్షాన, పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ వారి సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేశారన్నారు. నిత్యం కమ్యూనిస్టు పార్టీ కోసం అనేక ఉద్యమాలలో పాల్గొని నిరుపేదల ఇంటి స్థలాల కోసం ముందుండి పోరాడి ఇప్పించిన ఘనత కామ్రేడ్ వెంగమ నాయుడు దే అన్నారు. ఆయన ఆశయాలను పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, జూటూరు బషీర్ ,గరిడి శివన్న, రామయ్య, వెంకటయ్య, చౌడప్ప, బాల చౌడయ్య, పల్లా కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, స్టాంప్ రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి సిపిఐ నాయకులు వెంకటస్వామి, మాబు సిపిఐ నాయకులు వెంగమ నాయుడు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పంతంగుల గూడెంలో సారా భట్టి లపై ఎక్సైస్ శాఖ శాఖ అధికారులు దాడులు

**ఏలూరు :**డిప్యూటీ కమిషనర్ ఆఫ్ఫనివారం ప్రోహిబిషన్ మరియ ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ. కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చింతలపూడి మండలం పంతంగల గూడెం గ్రామము లో చింతలపూడి అధికారులు మరియు వారి సిబ్బంది ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా దారవతు శిరీషా కు సంబంధించిన (50) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి , ఆ మహిళ వద్ద నుండి (5) లీటర్లు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని ఆమె పై కేసు నమోదు చేయడమైనది , మరియు ఆ మహిళ కు బెల్లం సరఫరా చేసిన వ్యక్తి హాసవతు లక్ష్మీ కుమారి వద్ద నుండి (5) లీటర్ల నాటు సారాయి మరియు (5) కెజీల బెల్లం ను స్వాధీన పరచుకొని ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనదిఅలాగే మద్యం చెడు ప్రభావాలు నుండి విముక్తి కొరకు సెంటర్ గూర్చి కేర్ కమిటీ అవేర్నెస్ కార్యక్రమం ద్వారా చింతలపూడి బస్టాండ్ లో ప్రజలందరికీ అవగాహన నిర్వహించడమైనదిఅలాగే ఈ రోజు లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో కల్లు సొసైటీ లోని కల్లు దుకాణము ల నుండి రసాయన పరీక్ష పంపు నిమిత్తం మొత్తం నాలుగు కల్లు శాంపిల్స్ లను తీయడమైనదిఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!



## అనంతలో మధ్యాహ్న భోజనం యూనియన్ రాష్ట్ర మహాసభలుమధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ప్రమాద బీమా కల్పించాలిదయా రమాదేవి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





**అనంతపురం :**సెప్టెంబర్ 13,14 తేదీల్లో అనంతపురంలో జరిగే మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర మహాసభల ను జయప్రదం చేయాలని గనే నాయక్ భవనం నందు శనివారం సన్నాహక సదస్సు జరిగింది ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి గ హాజరయ్యారు ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం పేరు మార్పు చేశారు మెనూ మార్చారు కార్మికుల బ్రతుకులు మాత్రం మారలేదు పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచడం లేదు నెలల కొద్ది బిల్లులు, వేతనాలు పెండింగ్లో ఉంటున్నాయి పెండింగ్ వేతనాలు బిల్లులు వెంటనే చెల్లించాలని ధరల పెరుగుదలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థికి మెనూ చార్జీలు కనీసం 20 రూపాయలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే వంట గ్యాసు సరఫరా చేయాలి,వంట చేసేటప్పుడు అనేక ప్రమాదాలకు కార్మికులు గురవుతున్నారు స్కూల్స్ ప్రథమ చికిత్స మెడికల్ కిడ్స్ ప్రమాద బీమా సౌకర్యం కల్పించి, ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబాలను 20 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు, మిడ్ డే మీల్స్ కార్మికులకు సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ సరఫరా చేయాలి 10 నెలలకి వేతనం ఇస్తున్నారు 12 నెలలకు వేతనం ఇవ్వాలని , మౌలిక సౌకర్యాలు (మంచినీరు బ్లౌజులు మాస్కులు యాప్ రాను) ప్రభుత్వం సరఫరా చేయాలని కోరారు పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్ప గించకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమస్యల న్నింటిపైనా రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించబోతున్నామని అన్నారు జిల్లాలో ఉన్నటువంటి కార్మికులు ఉపాధ్యాయులు ప్రజలు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగమణి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ ,ఐక్య ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షు లు రమణయ్య సీఐటీయూ పెద్ద పప్పూరు కుల్లాయప్ప యూనియన్ నాయకులు పద్మావతి ఒసురమ్మ, శివలింగమ్మ, మంజుల, రాజేశ్వరి, నాగలక్ష్మి దప్పు నాగేంద్ర బి నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ మహిళలకు దారి దీపం - నోబెల్ పురస్కార గ్రహీత మలాలా: లయన్: డా: కెప్టెన్: బుర్ర మధుసూదన్ రెడ్డి, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు





**కరీంనగర్ :**తన 10 ఏటనే బాలికలు, మహిళలోకం పట్ల జరిగిన వివక్షకు వ్యతిరేకంగా పోరాడి ప్రపంచ మానవాళి దృష్టిని ఆకర్షించిన పాకిస్థానీ మలాలా యూసఫ్‌జాయ్ నేడు విశ్వ మహిళలకు, ముఖ్యంగా బాలికలకు ప్రేరణ శక్తిగా నిలుస్తున్నదని సీనియర్ లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా మాలాలా జన్మదినం సందర్భంగా "మలాలా దినోత్సవం" జరుపుకుంటున్న వేళ స్థానిక నందినీ కాన్వెంట్‌లో మరియు వాల్మీకి విద్యాలయంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 17వ ఏటనే నోబెల్ శాంతి పురస్కారాన్ని అందు కున్న మలాలా నేడు తన 28వ ఏట ప్రపంచవ్యాప్తంగా లింగ అసమానతలను రూపుమాపడానికి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఒక కలం, పుస్తకం, టీచర్ మాత్రమే బాలికల జీవితాలను మార్చగలరా నమ్మే మలాలా తన పోరాటాలతో నిండిన జీవితాన్ని ఉదాహరణగా చూపడం హర్షదాయకమని అన్నారు. సభాధ్యక్షత వహించిన డా: యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ నేటి యువత తలరాతను ఏకైక చదువు మాత్రమే మార్చగలదని, విద్యను నమ్మితే పెదరికం పారిపోయి, మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. చదువుకుంటే మెతుకు దొరకుతుందని చదువుకుంటేనే బతుకు మారుతుందని చెప్పారు ఇటీవల ఒక యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందిన డా: యాదగిరి శేఖర్ రావును. విద్యార్థుల సమక్షంలో కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త కె. సంజీవరెడ్డి, శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**ఆదోని :** నాగలా పురంలో 9రోజుల సుపరి పాలనలో తొలి అడుగు కార్య్ర కమం ఆదోని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యం లో “సుపరి పాలనలో తొలి అడుగు” కార్యక్రమం భాగంగా నాగలాపురం గ్రామంలో సందర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ మరియు నియోజకవర్గ పరిశీలకుడు ధర్మవరం సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడుతూ:“ప్రతి ఇంటిని సందర్శిస్తూ, గత ఏడాది కూటమి పాలన ఫలితాలను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం. ప్రతి ఇంటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ, సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటు న్నాం” అని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం నిధులు త్వరలో విడుదల కానున్నట్టు వెల్లడించారు. ఈ పథకానికి సంబంధించి అర్హుల జాబితా సచివాలయంలో ఉంచబడిందని, ఎవరి పేర్లు జాబితాలో లేనపక్షంలో వారు సచివాలయానికి వెళ్లి నమోదు చేసుకోవాల్సినదిగా రైతులకు సూచించారు. అలాగే, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లా పరిధిలో ప్రారంభమవుతుందని చెప్పారు. 18 నుండి 45 ఏళ్ల మధ్య వయస్సు గల మహిళలకు నెలకు రూ.1500 చొప్పున నగదు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:ఉమాపతి నాయుడు (తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు),దేవేంద్రప్ప (కురుబ కార్పొరేషన్ చైర్మన్), శ్రీకాంత్ రెడ్డి,వాల్మీకి తిమ్మప్ప, దిబ్బనకల్ సర్పంచ్ లక్ష్మన్న,బసాపురం రామస్వామి, ఆరెకల్ రామకృష్ణ, రంగస్వామి నాయుడు, అయ్యన్న, బసవరాజు, అప్సర్ భాష, అల్తాఫ్, వలమన్న,మరియు యువ నాయకులు మారుతీ నాయుడు, బసవరాజు,తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, ఈరన్న, వెంకటరెడ్డి, వీరేష్, నాగప్ప,నాగలాపురం మాజీ సర్పంచ్ లింగన్న,ఉరుకుందు చిన్న మల్లేష్, లింగన్న, నరసప్ప, వెంకటేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు గోల్ ను నిర్దేశించుకోండి

**- కష్టంతో కాకుండా ఇష్టంతో చదవండి**
**- కష్టపడితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారు**
**- ఆకట్టుకున్న ఇష్టా ఫ్రెషర్స్ డే వేడుకలు**
**- ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా జూనియర్ కళాశాల**
**- పటేల్ గూడ బ్రాంచ్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు**






**పటాన్ చెరు :**ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా జూనియర్ కళాశాల కృష్ణవేణి క్యాంపస్ పటేల్ గూడ బ్రాంచ్ ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఎస్ఎల్వి కన్వెన్షన్ సెంటర్లో ఇష్టా విద్యాసంస్థల అకాడమిక్ డీన్ వి.ప్రేమ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్మీడియట్ జిల్లా అధికారి డి గోవిందరావు, పటాన్ చెరు ఏపీజే అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభిం చారు. సందర్భంగా జరిగిన సమావేశంలో ఇంటర్మీడియట్ జిల్లా అధికారి డి.గోవిందరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. పుట్టినప్పుడు ఉయ్యాల్లో వేస్తారని, చనిపోయినప్పుడు నలుగురు మోస్తారు, ఈ మధ్యలో మనం ఏదో చేయాలనే తపన నీలో ఏర్పడాలన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ దశలోనే ఒక మంచి గోల్ పెట్టుకుని కష్టపడితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువు మీద దృష్టి పెట్టాలని అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులకు సూచించారు. యువత చేతిలోనే భారతదేశ భవిష్యత్తు ఉందని, విద్యార్థులు ఈ దశలో సక్సెస్ కావడానికి ఒక మంచి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని విద్యార్థుల కు తెలిపారు. ప్రతి విద్యార్థి లో అన్ని మంచి లక్షణాలే ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట మాట్లాడుతూ... ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో ఉంటూ క్రమశిక్షణతో చదువుకోవాలని తెలిపారు.కొత్త , పాత విద్యార్థుల కు మధ్య స్నేహభావాలు రూపొందించుకోవడంలో ఫ్రెషర్స్ డే చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరి ని ఆలరించాయి. ఈ కార్యక్రమంలో పటేల్ గూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ పి.దీప, వైస్ ప్రిన్సిపల్ రాధా, బీరంగూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ జె.తులసి, వైస్ ప్రిన్సిపల్ పి.పవన్, ఇష్ట ఐఏఎస్ అకాడమీ పటాన్ చెరు బ్రాంచ్ హెడ్ మాధవి, ఇష్టా విద్యాసంస్థల ఫిజికల్ డైరెక్టర్ డి.రమేష్, విద్యాసంస్థల అడ్మిన్ జె.వినోద్ కుమార్, ఎస్.వర్ష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భార్యాభర్తల మధ్య విభేదాలతో పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి



**ఏలూరు, .** పురుగుల మందు త్రాగిన వ్యక్తి చికిత్స పొందుతూ ఏలూరు పెద్దసుపత్రిలో మృతి చెందాడు పెదవేగి మండలం న్యాయం పల్లి గ్రామానికి చెందిన డి రమేష్ 40 స్థానికంగా కూలి పనులు చేస్తూ భార్యా ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తున్నాడు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య విభేదాలు ఉన్నాయి. ప్రస్తుతం భార్య కలపర్రు లో తన పుట్టింటిలో ఉండగా ఇతను న్యాయంపల్లిలో శుక్రవారం పురుగు మందు తాగాడు. శనివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు

## యువత ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి.అంబికా ఫౌండేషన్ సేవలు అభినందనీయం కలెక్టర్ వినోద్ కుమార్ .వి .ఐఏఎస్.






**అనంతపురం :**ఉపాధి కల్పనే లక్ష్యం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మెగా జాబ్ మేళాకు భారీ స్పందన. వచ్చిందని చదువుకున్న నిరుద్యోగ యువకులు ఆత్మవిశ్వాసంతో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి . ఐఏఎస్ తెలిపారు. శనివారం ఉదయం అనంతపురం పార్లమెంట్ సభ్యులు, ఓబీసీ, కేంద్ర సిల్క్ బోర్డ్, లేబర్, టెక్స్టైల్స్ మరియు నైపుణ్యాభివృద్ధి కమిటీ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అంబికా ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్. కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి .ఐఏఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅర్హులైన నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు పొంది ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అలాగే మంచి లక్ష్యాలతో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు ఎదిగి ఆర్థికప్రగతిసాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ యువతకు ఎంతో మార్గదర్శకంగా నిలిచారని అంబికా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు ఈరోజు మెగా జాబ్ మేళా జరపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ప్రాంతం అనంతపురం జిల్లా మూడవ స్థానంలో ఉందన్నారు.జిల్లాలోని ఎంతోమంది నిరుద్యోగ యువత ఉపాధి కోసంప్రయత్నంచేసుకుంటారని అలాంటి వారికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. దాదాపు 25 పైగా వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధుల సహకారంతో అంబికా ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ఎంతోఅభినందనీయమన్నారుయువతకు తమవంతుగా ప్రోత్సహిస్తున్న అంబికా ఫౌండేషన్ నిర్వాహకులను కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా తపన పడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయ కమని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిపే విధంగా స్వర్ణాంధ్ర విజన్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఇందులో అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని వాటి అమలుకు కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ విజన్ లో భాగంగా యువతకు కూడా ఉద్యోగ, ఉపాధి కల్పనతో పాటు ఆర్థిక అభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్రవిజన్ ముఖ్య లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అవకాశాలపై ఈరోజు హాజరైన నిరుద్యోగ యువత అలసత్వం ప్రదర్శించకుండా ఉపాధి ఉద్యోగ అవకాశాలను పొందాలన్నారు. ఉద్యోగ భద్రత ఉన్నప్పుడే సమాజంలో గౌరవం పొందవచ్చునని కలెక్టర్ సూచించారు. ఈ మెగా జాబ్ మేళాలో ఎక్కడ అవకాశం ఉన్నా కూడా ఆ ప్రాంతాలకు వెళ్లి అక్కడ కష్టపడి ,ఇష్టపడి పనిచేసి ఆయాసంస్థలయాజమాన్యాలకు మంచి పేరు తీసుకొని వచ్చేవిధంగాకృషిచేయాలనికలెక్టర్ తెలిపారు. ఈరోజు అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల తో పాటు చిత్తూరు, కర్నూలు తదితర ప్రాంతాల నుంచి మెగా జాబ్ మేళాలో పాల్గొనడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వివిధ ప్రాజెక్టుల స్థాపన కొరకు భూ సేకరణ పనులు జరుగుతున్నాయని తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు సులభతరంగా ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటు న్నట్లు కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఉన్న ఈ పరిశ్రమలలో ఉద్యోగాలకు ఎంపికై మంచి భవిష్యత్తు పొందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షిస్తూ నిరుద్యోగ యువత కు ఆల్ ద బెస్ట్ అని తన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పనే ముఖ్య లక్ష్యంమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిరుద్యోగులను ఆదుకునే విధంగా అనేక పథకాలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని భావించి ప్రధాని నరేంద్ర మోది నేతృత్వంలో యువతను అనేక విధాలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఎంపీ తెలిపారు. అలాగే రాష్ట్రంలో అర్హులైన ప్రతి యువతకు నైపుణ్య అభివృద్ధి సంస్థద్వారాఉపాధిఅవకాశాలు కల్పించి సమాజంలో గుర్తింపు ఉండే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా స్వర్ణాంధ్ర 20 47 విజన్ కు స్ఫూర్తిగా భవిష్యత్తులో అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలు రూపొందించుకొని వాటి అమలుకు కృషి చేస్తామని ఎంపీ తెలిపారు. హైదరాబాద్ నగరం ను ప్రపంచ స్థాయిలో హైటెక్ సిటీగా గుర్తింపు తెచ్చారని తెలుగుజాతి గర్వపడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వ భాగంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు.అంబికా ఫౌండేషన్ అభివృద్ధి పథంలో ముందుకు సాగిపోతూనే యువతకు ఉపాధి కల్పించాలని ధ్యేయంతో వివిధ కంపెనీల సహకారంతో నేటి మెగా జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ జాబ్ మేళా కు సంబంధించి ఆన్లైన్ ద్వారా సుమారు 1600 మంది దరఖాస్తు చేసుకున్నారని, ప్రస్తుతం 2000 దాకా వచ్చిన అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. 2009 సంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు అంబికా ఫౌండేషన్ స్థాపించి ఇప్పటివరకు విద్య, క్రీడాభివృద్ధి, వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో కూడా వీలైనంతగా ఫౌండేషన్ ద్వారా వివిధ కార్యక్రమాలను నిర్వహించడంజరిగిందన్నారు. తొలిసారి నిర్వహించిన జాబ్ మేళాలో 200 మంది దాకా నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు అంబికా ఫౌండేషన్ ద్వారా కల్పించామని ఈరోజు రెండవ దశలో నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం తనకెంతో ఆనందంగా ఉందని ఇంత పెద్ద ఎత్తున స్పందన లభించడం గొప్ప విషయం అన్నారు. గత ఎన్నికల సమయంలో తాను యువతను ప్రోత్సహిస్తానని మాటఇచ్చానని దానికి అనుగుణంగా నేప్రముఖకంపెనీల ప్రతినిధులతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అంబికా ఫౌండేషన్ దినదినాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న వారందరికీ ఎంపి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మెగా జాబ్ మేళాలో వందలాదిమంది నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తనయుడు డా.జి.వి. వీక్షిత్ మాజీ నగర మేయర్ స్వరూప, ప్రముఖ న్యాయవాది పరిటాల శైలజ వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు నిరుద్యోగ యువతీ యువకులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శింగనమల క్రాస్ మరువ కొమ్మా వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం





**అనంతపురం :**అనంతపురం జిల్లా సింగనమల క్రాస్ ఋషశృంగ మహాముని మరియు శ్రీ రంగరాయల విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు కొరకు అన్నదాన ఈ కార్యక్రమాన్ని రుషి శృంగామహాముని విగ్రహం చెరువు నిర్మాణ కర్త శ్రీ రంగరాయల వారి విగ్రహం ఏర్పాటు కు సింగనమల గ్రామస్తులు మండల నియోజవర్గం శివపురం గ్రామస్తులు భక్తులు అనేకమంది వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు రాంచరణ్ యాదవ్ అనంతరం వారు మాట్లాడుతూ సింగనమల పుట్టకకు కారణమైన మహానీయులు నేటికీ రైతులకు ఆదర్శం గా నిలిచిన శ్రీ రంగరాయలు చెరువు నిర్మాత విగ్రహమును ఏర్పాటుకొరకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమంలో సింగనమల గ్రామస్తులు శివపురం గ్రామస్తులు వాహనదారులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు సింగనమల క్రాస్ లో ఈ శ్రీ రుషియంగా మహాకార్యాన్ని తలపెట్టినందుకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అలానే మరికొందరు భక్తులు అన్నదాన కార్యక్రమానికి కావాల్సిన బియ్యం నిత్యవసర సరుకులు ఇస్తామని ముందుకు రావడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రామ్ చరణ్ యాదవ్, శివపురం గ్రామస్తులు పెద్ద వెంకటప్ప,పెద్ద వెంకటప్ప,వెంకటప్ప,రమణయ్య,ప్రసాద్, ఆదినారాయణ గంగరాజు చిన్న జలాల పురం మాజీ సర్పంచ్ ఎర్రప్ప, మల్లికార్జున ప్రకాష్ యాదవ్, నరసింహ,మధువాల్మీకి,లక్ష్మయ్య, గంగన్న,రాముడు నారాయణస్వామి, అనీలు నల్లప్ప, ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు

## అట్టహాసంగా ఆల్ ఇండియా చెస్ పోటీలు ప్రారంభం....







**... 600 మందికి పైగా క్రీడాకారులు హాజరు**
**... పోటీలను ప్రారంభించిన డివైఎస్ఓ, ఒలంపిక్, ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు**
**... తొలిరోజు ముగిసిన నాలుగు రౌండ్ల పోటీలు**








**కరీంనగర్ :**కరీంనగర్ వేదికగా జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యం లో డెమొక్రటిక్ చెస్ ఫెడరేషన్ సహకారంతో కరీంనగర్ లోని వీ కన్వెన్షన్ లో శనివారం 3వ ఆల్ ఇండియా జూనియర్, ఓపెన్ చెస్ చాంపియన్షిప్ 2025 పోటీలు అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 600 మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. హాజరైన క్రీడాకారులకు స్విస్ లీగ్ పద్ధతిలో 8 రౌండ్ల వరకు పోటీలను నిర్వాహకులు ఏర్పాటు చేయగా తొలి రోజున నాలుగు రౌండ్ల వరకు పోటీలను నిర్వహించారు. అంతకుముందు ఈ పోటీలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి శ్రీనివాస్ గౌడ్, ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగం లక్ష్మణ్,తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి లు హాజరై జ్యోతి ప్రద్యులను చేసి తొలి ఎత్తును వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ అంటేనే క్రీడా పోటీల నిర్వహణకు, క్రీడాకారులకు నిలయం అని అన్నారు. జాతీయస్థాయి చెస్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందని పోటీలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా వారు అభినందించారు. చదరంగం క్రీడ విద్యార్థుల మెదస్సుకు పదను పెడుతుందన్నారు.చెస్ లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారు అన్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులందరూ విశ్వనాథన్ ఆనంద్, గుకేష్, ప్రజ్ఞానంద్, అర్జున్ ఎరగేసి, కోనేరు హంపి లాంటి మహోన్నత వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని సూచించారు. పోటీల నిర్వాహకులు జీనియస్ అకాడమీ డైరెక్టర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ అందరి సహకారంతో కరీంనగర్ లో మూడవసారి ఆల్ ఇండియా స్థాయిలో పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో చెస్ క్రీడకు క్రేజీ తెచ్చేందుకే ప్రతి సంవత్సరం పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సుమారు లక్ష రూపాయల పైగా నగదు పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, కోఆర్డినేటర్ సృజన్ కుమార్, చీఫ్ ఆర్బిటర్ బొల్లం సంపత్, ఉష టేబుల్ టెన్నిస్ క్రీడా సంఘాల కార్యదర్శులు భార విద్యాసాగర్, దారం గౌతమ్ రెడ్డి, జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ లతోపాటు నూనె సాయి కృష్ణ, తాటిపల్లి సతీష్ బాబు, క్రీడాకారులు, తల్లిదండ్రులు , పీ ఈ టీ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం: ఏజీఎం హేమంబర్



ఎల్బీనగర్: ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షి ద్దామని నారాయణ పాఠశాలల ఏజీఎం హేమంబర్ అన్నారు. ఎల్బీనగర్ శివగంగ కాలనీ లో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో వనమహోత్సవ కార్య క్రమంలో భాగంగా మొక్కలు నాటారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు అని అన్నారు. ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని సృష్టించేందుకు చెట్లను నాటుతామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని పాఠశాలలోని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. చెట్లు భూమిపై కాలుష్యాన్ని తగ్గించడంలో దోహదపడతాయన్నారు. ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో చెట్లు సహాయపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరి ప్రసాద్, ఆర్ ఐ రవి ప్రసాద్, ఏవో రాధా, అకాడమిక్ డీన్ నరేష్, వి పి సంధ్య ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నడక ఆరోగ్యానికి ఎంతో మేలు

### వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి.




ఎల్బీనగర్: ప్రతిరోజు నడకని అలవాటు చేసుకోవాలని, నడక ఆరోగ్యానికి ఎంతో మేలు అని చిత్రలేఅవుట్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ రామచంద్రారావు అన్నారు. శనివారము ఆర్కేపురం డివిజన్ చిత్రాలు లేఔట్ పార్కులో ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ను ముత్తూట్ ఫైనాన్స్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరు నెలలు ఒక సారీ ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని అన్నారు . 8 గంటలూ నిద్ర పోవాలని తగినంత నీరు తీసుకోవాలని యోగ, మెడిటేషన్ చేయాలని సూచించారు. బయటి ఆహారానికి దూరంగా ఉండాలని, ఇంట్లో ఉండిన ఆహారాన్ని తినాలని అన్నారు.

## నాదర్‌గుల్ ప్రధాన రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మీర్పేట్: బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ నుండి నాదర్ గుల్ ప్రధాన రహదారి విస్తరణ పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారు లతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో పాలకవర్గం కేవలం రోడ్డు విస్తరణకు 9 కోట్ల నిధులు కేటాయించారని, విద్యుత్ స్తంభాల తరలింపు, చెట్ల తొలగింపు కొరకు నిధులు పెట్టలేదని అన్నారు. రోడ్డు విస్తరణకు అడ్డంకిగా మారిన ఫారెస్ట్ అధికారులు గుర్తించిన 75 చెట్లను తొలగించాలని, విద్యుత్ స్తంభాలను కూడా తొలగించాలని, వాటి వ్యయానికి సంబంధించిన సుమారు నలభై లక్షల చెల్లింపు ఆ శాఖకు చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు విస్తరణకు అడ్డంకిగా ఉన్న చెట్లను వీలైతే వేరే చోటుకు తరలించాలని, లేదా తొలగించాలని అధికారులకు సూచించారు. నాదర్ గుల్ గ్రామ రహదారి విస్తరణ పనులు గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు సమన్వయంతో చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీ ఈ వెంకన్న, వి యాదగిరి, రాకేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పీహెచ్సీ 30 పడకల పెంపుకు మంత్రి సానుకూలం..

### ఎమ్మెల్యే డా.మురళీ నాయక్



,నెల్లికుదురు: మానుకోట జిల్లా నెల్లికుదురు పిహెచ్సి ని 30పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ తెలిపారు.ఈ మేరకు హైదరాబాదులో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన సమయంలో వీలైనంత త్వరలో దవాఖానాను ఉన్నతీకరించనున్నట్లు మంత్రి స్పందించారన్నారు. గూడూరులో సైతం 30 పడకల హాస్పిటల్ ను 50 పడగలకు పెంచడానికి మంత్రి అంగీకరించినట్లు వెల్లడించారు.

## యువ ఎలక్ట్రీషన్ ప్లంబర్ నూతన కమిటీ ఎన్నిక



సంస్థాన్ నారాయణపురం: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల యువ ఎలక్ట్రీషన్, ప్లంబర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బైకని శంకరయ్య, ఉపాధ్యక్షులుగా రాపర్తి గోవర్ధన్, చుక్క వంశీ, ప్రధాన కార్యదర్శిగా సోలాపురం తులసీదాస్, బండి శ్రీను, కోశాధికారిగా పొట్ట గణేష్, జక్కిడి విజయ్, కార్యవర్గ సభ్యులుగా జనగాం గిరిబాబు, అచ్చిని రవి, మంచాల చంద్రయ్య, అఖిల్, హతిక్, చుక్క అశోక్, మొగుదాల సాయి, రాజు, రవి, జోహార్,దత్తు, లింగస్వామి, శికిలమెట్ల నితిన్, అచ్చిని ప్రవీణ్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన మండల కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు ప్రతి ఒక్కరూ కమిటీ ఆదేశించిన నిబంధనలను ప్రకారం ప్లంబర్ అండ్ ఎలక్ట్రీషన్ వరకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి: సబితా ఇంద్రారెడ్డి.



మీర్ పేట్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచుకొని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయమంటే ప్రతిపక్షాలను తిట్టే కార్యక్రమాన్ని ఎంచుకున్నారని మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మీర్పేట క్యాంప్ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ జన్మదిన సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో కేక్ కట్ చేశారు. అరవింద శర్మకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజులోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి నోటిఫికేషన్ లు జారీ చేయడం లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఉపాధ్యక్షుడు లక్ష్మీ నరసింహ రెడ్డి, బడంగ్పేటు బిఆర్ఎస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, మీర్పేట్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి,న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, కొండ్రా శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, శ్యామ్ గుప్తా, మహమూద్ జహీద్, ముంచితల జగన్, బాలు శ్రీ , కంచర్ల శేఖర్, రమేష్, శ్రీకాంత్ గౌడ్, వల్లూరి రమేష్, కపిల్, నవీన్ లోకి పాల్గొన్నారు.

## జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి

హైదరాబాద్: దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సమావేశాలు సెప్టెంబర్ రెండవ వారంలో రాజస్థాన్ లోని జైపూర్ లో నిర్వహించాలని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. మీడియా సంస్థల వివాదాలు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది. దేశవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ కు అధికారాలు కల్పించాలని సమావేశం కోరింది.శనివారం ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ లో జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు దివంగత కే. విక్రమ్ రావు మరణం కారణంగా ఐఎఫ్ డబ్ల్యూజే లో ఏర్పడిన అధ్యక్ష స్థానాన్నిభర్తీ చేయడానికి త్వరలో ఎన్నికల ప్రక్రియకు వెళ్లాలని వర్కింగ్ కమిటీ సమావేశం నిర్ణయించింది. యూనియన్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారిని నియమించి ఫెడరేషన్ నియమావళి ప్రకారం నూతన కార్యనిర్వాహక వర్గాన్ని వర్కింగ్ కమిటీని, జాతీయ కౌన్సిల్ సభ్యులను ఎన్నుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న మహిళలకు ఫెడరేషన్ లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కూడా సమావేశం అభిప్రాయపడింది. తన జీవితకాలంలో ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కే. విక్రమరావు చేసిన కృషిని సమావేశం కొనియాడింది. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలపై సమావేశంలో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ లు, జర్నలిస్టుల రక్షణ చట్టం,జాతీయ పెన్షన్ స్కీం తదితర అంశాలపై చర్చించారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉపేంద్ర సింగ్ రాథోడ్, పి. పరమేశ్వర రావు, కార్యదర్శులు విశ్వదేవ్ రావు, పులిపలుపుల ఆనందం, శాంతకుమారి, కోశాధికారి రజత్ కే మిశ్రా,వర్కింగ్ కమిటీ సభ్యులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య, ఎల్గోయి ప్రభాకర్, సల్మాన్ ఖాన్, హసీబ్ సిద్దిఖి, సుధీర్ మధూకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఖాజీపేటలో జాతీయస్థాయి ఖోఖో పోటీలు

హనుమకొండ: రాష్ట్ర క్రీడా చరిత్రలో తొలిసారిగా సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్‌షిప్‌కు ఖాజీపేట ఆతిథ్యమివ్వనున్నట్లు తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ ,రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి తెలిపారు. ఈ మేరకు వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని శ్యామల గార్డెన్ లో ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ ఎన్నికైన జంగా రాఘవరెడ్డి,కేకేఎఫ్ఐ ఉపాధ్యక్షులు సీతారాంరెడ్డి,కేకేఎఫ్ఐ కార్యవర్గ సభ్యులు ఎన్, కృష్ణమూర్తి,ప్రసాద్, సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వై మహేందర్ రావుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఖో ఖో ఫెడరేషన్ లో ప్రతిష్టాత్మకమైన ఎథిక్స్ కమిటీ కన్వీనర్గ తన ఎన్నికకు సహకరించిన ఖోఖో ఫెడరేషన్ బాధ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలో క్రమశిక్షణ తో కూడిన ఖోఖోను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. జాతీయస్థాయి వేదికగా తెలంగాణ క్రీడాకారులు రాణించేందుకు దాదాపు 12 లక్షలతో ఖోఖో మ్యాట్లను అందించినట్లు చెప్పారు. పర్యవసరంగా సబ్ జూనియర్ నేషనల్లో మన రాష్ట్ర జట్టు రజత పతకం సాధించినట్లు చెప్పారు.ఖోఖో తోపాటు మిగతా క్రీడల అభివృద్ధికై ఉనికికిచర్ల సమీపంలో స్టేషన్ ఘణపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో మినీ స్టేడియం తో పాటు క్రీడా పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు ఈ విషయమై త్వరలో ముఖ్యమంత్రి క్రీడా సంఘాల ఆధ్వర్యంలో కలవనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్లో క్రీడా రంగానికి 465 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత



ప్రభుత్వం నుండి క్రీడా సంఘాలకు అందించవలసి ఉన్న 12 కోట్లను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీతారామిరెడ్డి మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలోనే ఖో ఖో క్రీడాభివృద్ధికి విశేషంగా కృషిచేసిన జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో దక్షిణ భారతదేశంతో పాటు దేశంలో ఖోఖో క్రీడ గణనీయంగా అభివృద్ధి చెందినున్నట్లు చెప్పారు. సమర్థుడైన జంగాకు ఈ పదవి వరించిందన్నారు. జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీల విజయవంత నిర్వహణకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం అందించను న్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో కీలక పదవులను లభించడం సంతోషదాయకమన్నారు.ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో రాష్ట్రంలో ఈ క్రీడా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. జంగా రాఘవ రెడ్డి నేతృత్వంలో జాతీయస్థాయి పోటీలను కనివిని ఎరగని రీతిలో నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ తో పాటు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోకో అసోసియేషన్లు,తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్,అథ్లెటిక్స్,రెజ్లింగ్, జూడో అసోసియేషన్ ల ఆధ్వర్యంలో జంగా రాఘవరెడ్డిని సన్మాన పత్రాలు,జ్ఞాపికలు అందజేసి గజమాలలతో ఘనంగా సన్మానించారు. జంగా రాఘవరెడ్డి తో పాటు మిగతా పదవులకు ఎంపికైనా సీతారామిరెడ్డి కృష్ణమూర్తి ,ప్రసాద్ మహేందర్ రావు లను అతిథులు సన్మానించారు. తరలివచ్చిన అభిమానులు. .ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్గా ఎన్నికైన జంగా రాఘవరెడ్డి సన్మాన కార్యక్రమానికి క్రీడా సంఘాలతో పాటు క్రీడాకారులు ,క్రీడా అభిమానులు,జంగా అభిమానులు , నగరంలోని పలు డివిజన్లో తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశేషంగా తరలివచ్చారు. అభిమానులు రాకతో సన్మాన కార్యక్రమం కోలాహలంగా మారింది.జంగాపై అభిమానంతో గజమాలలు జ్ఞాపికలతో సన్మాన కార్యక్రమం ఆద్యాంతం ఉత్సాహంగా పూల వర్షంతో జంగాకు స్వాగతం పలుకుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర ఖోఖో క్రీడాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఖోఖోఅసోసియేషన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కత్తి కుమారస్వామి, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు బి. కైలాసం యాదవ్ తెలంగాణ అథ్లెటిక్స్,హ్యాండ్ బాల్,రెజ్లింగ్ అసోసియేషన్ల ప్రధాన కార్యదర్శులు కే సారంగపాణి,శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం,వరంగల్ జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు పి రమేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి లిల్లీ ఫ్లోరెన్స్, సాంబశివరావు,ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు రాజారపు రమేష్,సురేష్ , స్వప్న,రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటాం

పెద్దశంకరంపేట: రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు పాటుపడతామని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో జరిగిననారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ అబ్జర్వర్ పరిగి శాసనసభ్యులు రాంమోహన్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి టి జి హెచ్ సి చైర్మన్నిర్మలా జగ్గా రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి ,పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి టి పి సి ప్రధాన కార్యదర్శులు కదయాకర్ తార సింగ్ అనంతరం ఎంపీ ఎమ్మెల్యే లు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్న కాంగ్రెస్ పార్టీ కోసం మా కోసం ఎంతో కష్టపడ్డారు కష్టపడి ఎమ్మెల్యేగా నన్ను సురేష్ కుమార్ శేట్కర్ ను ఎంపీ గా గెలిపించారన్నారు. మా ఎన్నికల్లో మమ్మల్ని ఎంతో కష్టపడి గెలిపించారు ఇప్పుడు మా వంతు కష్టపడ్డ కార్యకర్తలను సర్పంచులుగా ఎంపీటీసీలుగా ఎంపీపీ లుగా జడ్పిటిసిలుగా గెలిపించుకునే బాధ్యత మాది మిమ్మల్ని గెలిపించే వరకు మీరు మా ఎన్నికల్లో ఎలాగైతే కష్టపడి పని చేశారు ఇప్పుడు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడి ప్రతి కార్యకర్తను గెలిపించుకుంటామని ఎమ్మెల్యే కార్యకర్తలకు హామీ ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నామని, కొత్త పథకాలు అమలు చేయాలని కొత్త సంస్కరణ ఆవిష్కరణ చేయాలన్న అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం, జనాభా ధమాషా ప్రకారం బీసీలకు సమాన వాటా దక్కాలని లక్ష్యంగా రాజకీయంగా బీసీలు ఎదగాలని కాంక్షతో ముందుకెళుతున్నాం అని వారు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన దేశానికి ఆదర్శం. రైతులకు ఏకకాలం లో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని 9 తొమ్మిది రోజుల్లోనే 9000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో రైతు భరోసా జమ చేయడం జరిగిందని బీసీ కుల గణన ఎస్సీ ఎ.బి.సి.డి వర్గీకరణ రైతు కూలీలకు ఆత్మీయ భరోసా వంటి పథకాలు చరిత్ర ఆత్మకం అని పేదవాడి కలను తీర్చాలని ఉద్దేశంతో ఒకోక్కరికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్నామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, భోజ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ఆనంద్ స్వరూప్ శేట్కర్ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్, దారం శంకర్ సెట్ తాహెర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, తదితర మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లు 42 శాతంతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మక అడుగని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అంబర్ పేట్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శిగా తోలుపునూరి కృష్ణగౌడ్ ఎన్నికైన సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం ఆర్డినెన్స్ తేవడానికి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం సామాజిక విప్లవానికి నాంది అని తెలిపారు. జనాభా ప్రతిపాదిక ప్రకారం రిజర్వేషన్లు పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, శ్రీమంత్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా, వ్యక్తికి స్వల్ప గాయాలు



**రాప్తాడుః** అనంతపురం నుంచి రాప్తాడు వైపుగా 44వ నెంబర్ జాతీయ రహదారిపై వెళ్తున్న ఆటో సాయంత్రం రాప్తాడు పండమేర్ బ్రిడ్జి వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కి స్వల్ప గాయాలు అయ్యాయి. డ్రైవర్‌ను108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## స్థానిక ఎన్నికల్లో మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించాలి:ఎండి. రహీం షరీఫ్



**సంస్థాన్ నారాయణపురం:**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మైనార్టీలకు రిజర్వేషన్ల పరం గా తగిన అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకుడు యండి. రహీం షరీఫ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు అన్ని విధాలుగా రిజర్వేషన్ల ప్రకారం న్యాయం జరిగిందని గుర్తు చేశారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో,తమకు రిజర్వేషన్ ప్రకారం న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సీఎం. రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి, మైనార్టీ నాయకులు పార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దని కోరారు.

## చలో హైదరాబాద్.. బీసీల మహా ధర్నా పోస్టర్ విడుదల



**సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ మండల కేంద్రంలో బీసీపీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ విచ్చేసి చలో హైదరాబాద్ బీసీ మహా ధర్నా పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయాల కోసమే ఈ యొక్క మహా ధర్నా ఈనెల 15వ తేదీన ఇందిరపార్కు దగ్గర జరుగుతుందని తెలిపారు. బిసి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిక్షం, వడ్డేపల్లి రాములు, రాసాల వెంకటేష్, ఉప్పల శ్రీను, జక్కిడి బాల్ రెడ్డి, చిలువేరు నరసింహ, బద్దుల యాదగిరి, రాసారా అంజి, గుండమల్ల బాలకృష్ణ, ఎస్కే జానీ, పాశం ధర్మయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు



**,పెద్దశంకరంపేటః** నారాయణ ఖేడ్ నియోజకవర్గ పరిధిలోని కల్హేర్ మండలం ఖానాపూర్ (కె) గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే దంపతులుప్రత్యేక పూజలు హెూమం నిర్వహించారుకార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి జయశ్రీ రెడ్డి దంపతులు. మాట్లాడుతూశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దయవలన నారాయణఖేడ్ నియోజకవర్గంలోనీ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండి సంతోషంగా జీవించాలని తల్లిని ప్రార్థించామని అన్నారు ఈ కార్యక్రమంలో మహా రెడ్డి వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అరవింద శర్మ జన్మదిన వేడుకలు



**ఎల్బీనగర్** :మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ జన్మదిన వేడుకలు శనివారము ఆర్కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ పార్టీ కార్యాలయంలో అరవింద్ మిత్రమండలి అధ్యక్షుడు మహమ్మద్ జాహిద్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అరవింద శర్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యా లకొండ శ్రీనివాస్ రెడ్డి,గొడుగు శ్రీనివాస్, కొండ్రా శ్రీనివాస్, శ్యాంసుందర్ గుప్తా, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్,బాలు శ్రీ, శ్రీకాంత్ గౌడ్,ముచ్చింతల జగన్, రమేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో ఆరోగ్యం సొంతం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్:**ప్రతిరోజు అరగంటసేపు వ్యాయామం చేయాలని తద్వారా ఆరోగ్యం వంతులుగా ఉంటారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. శనివారము నాగోల్ డివిజన్ పరిధిలోని సౌత్ ఎండ్ పార్క్ కాలనీ నందు నూతనంగా నెలకొల్పిన ఓపెన్ జిమ్ ను ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు చదువులతో కుస్తీ పడే యువత మానసిక పునరుత్తేజానికి వ్యాయామం అవసరం అని అన్నారు.ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు కనీసం అరగంట సేపు వ్యాయామం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చిరంజీవి , కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ విధానం రద్దుచేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి




**హైదరాబాద్ః** కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానం శ్రమ దోపిడీ విధానమని, ప్రభుత్వం వెంటనే ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగులు జేఏసీ డిమాండ్ చేసింది. శనివారం ఇందిరా పార్క్, ధర్నా చౌక్ వద్ద పులి లక్ష్మయ్య అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల జేఏసీ మహా ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాకు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, లోక్ సభ సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవి లు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఔట్సోర్సింగ్ విధానం అన్యాయమని, ఆ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అనేది రాజ్యాంగపరమైన హక్కు అని, అది నినాదమే తప్ప ఆచరణలో నోచుకోవడం లేదని వెంటనే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పనిచేయకపోతే ఏ ప్రభుత్వాలు అయినా నడవడం కష్టం ఆనీ అన్నారు. నాటి తెలంగాణ నుంచి నేటి తెలంగాణ వరకు నష్టపోయింది మొట్టమొదటిగా అవుట్సోర్సింగ్ ఉద్యోగులేనని వారికి న్యాయం జరిగేంత వరకు పూర్తిగా మద్దతిస్తామన్నారు. ప్రభుత్వ విధానాల్లో మార్పు రావాలనీ, ఔట్సోర్సింగ్ సమస్యలను చట్టసభలలో లేవనెత్తుతామనీ హామీ ఇచ్చారు. పలువురు నాయకులు మాట్లాడుతూ. అన్ని పార్టీలు కలిసి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీ సమావేశాల్లోపే కార్పొరేషన్ ఏర్పడే విధంగా ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వ మర్చిపోవడం దురదృష్టకరమని ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు సమస్యలు తెలంగాణ ఆత్మను ముట్టడిస్తాయన్నారు. ఔట్సోర్సింగ్ విధానం దోపిడి వ్యవస్థ అని, దీనిని రాజకీయ కోణంలో కాకుండా మానవత దృష్టితో చూడాలన్నారు. ఉద్యోగుల రక్తంతో తెలంగాణ ఆవిర్భావించిందని మర్చిపోవద్దన్నారు. ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులేషన్ కోసం కృషి చేయలన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం, ఈపీఎఫ్, ఈఎస్ఐ, ఎక్సగ్రేషియా, పెయిడ్ లీవ్స్ మొదలైన కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గిగ్ వర్కర్స్ కు ఏర్పాటు చేసిన కార్పొరేషన్ వలే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మా బలాన్ని నిరూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలంగాణ వాది పృథ్వీరాజ్, దాసరి శ్రీనివాస్ ఎర్రోళ్ల శ్రీనివాస్ నరసయ్య గౌడ్ శివారెడ్డి క్రాంతి, మనోహర్ నాయక్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాదాలు చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దుః మంత్రి పొన్నం ప్రభాకర్

**నల్లగొండః** లపొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తులోచర్యలు చేపట్టనున్నమని రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.వాహనాల వెనకవైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీవో తీసుకురానున్నమని ,అలాగే డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు.శనివారం మంత్రి రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని దండంపల్లి వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడపడం,వాహనం ఫిట్నెస్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఉపయోగపడు తుందని అన్నారు.మనిషికి జబ్బు చేసినప్పుడు సీటీ స్కాన్ తీసిన విధంగానే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లో సాంకేతిక పరికరాల సహాయంతో సుమారు 15 అంశాలలో వాహనం రోడ్డుపై తిరిగేందుకు పనికి వస్తుందా లేదా అన్నది నిర్ధారిస్తుందని తెలిపారు. రవాణా రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావా లన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి 8 కోట్ల రూపాయల వ్యయంతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రవాణా శాఖ ద్వారా స్క్రాపింగ్ పాలసీని తీసుకువచ్చామని,ఏటీసీ వల్ల ప్రతి వాహనం వాహన సారథి పరిధిలోకి వచ్చే విధంగా తెలంగాణను వాహన సారథిలో భాగస్వామ్యం చేశామని,ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా ట్రాఫిక్ అవేర్నెస్ క్యాంపుల నిర్వహణ,పాఠశాలల్లో విద్యార్థులకు క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ లను ఆటోమేటిక్ గా నిర్వహించి ఆ టెస్ట్ లో పాస్ అయితేనే డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని,పాశ్చాత్య దేశాల మాదిరిగానే తెలంగాణలో సైతం ఎవరైనా నిబంధనలు అతిక్రమించితే జరిమానా విధించడమే కాకుండా, పొరపాటున వాహన ప్రమాదం చేసినట్లయితే అవసరమైతే వారి లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు చేపట్టనున్నామని వెల్లడించారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వలన 20 నెలల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని,నల్గొండ జిల్లాకు70 ఈ బస్సులు ఇవ్వగా,10 బస్సులు నార్కెట్ పల్లికి,తక్కినవి ఇతర ప్రాంతాలకు తిప్పనున్నట్లు వెల్లడించారు.నార్కెట్ పల్లికి 80 కొత్త బస్సులు కావాలని,అలాగే నార్కెట్పల్లి కి నూతన డిపో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రవాణా శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ సరిగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రమాదాల నివారణలో భాగంగా నల్గొండజిల్లాలో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఏర్పాటు



చేయడం సంతోషమని, జిల్లా యంత్రాంగం తరపున ఏటీసికి అవసరమైన సహకారం ఇస్తామని తెలిపారు.జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీవాణి మాట్లాడుతూ మాన్యువల్ గా కాకుండా మిషన్ ద్వారా వాహనాలను పరీక్షించే అవకాశం ఏ టి సి ద్వారా ఉందని తెలిపారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషన్ చంద్రశేఖర్, విశ్రాంత ఆర్టీవో మోహన్ రెడ్డి ,ఆర్టిఓ మెంబర్లు రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యలో అంతరాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలిః ఏ.నర్సిరెడ్డి




**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో విద్యలో అంతరాలను తొలగించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ ఏ. నరిసిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో విద్యలో అంతరాలు సమసిపోయేది ఏట్లా అనే అంశంపై రౌండ్ టేబుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నరిసిరెడ్డి మాట్లాడుతూ... విద్య, వైద్యం, ప్రభుత్వం యొక్క భాద్యత అన్నారు.1971లోనే రాష్ట్ర ప్రభుత్వం విద్యలో అంతరాలను సృష్టించిందన్నారు.1990 తరువాత ప్రైవేట్ పాఠశాలలు వచ్చాక మరింతగా అంతరాలు పెరిగాయని అన్నారు. తమ ఆర్థిక స్థోమతను బట్టి పిల్లలు వివిధ పాఠశాలల్లో చదువుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు నమోదు పడిపోతుందని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక ప్రధాన కార్యదర్శి ఎం. రాధేశ్యామ్, వివిధ సంఘాల నాయకులు ఆర్. వెంకట్రెడ్డి, పి. శంకర్, రిటైర్డ్ డిఈఓ నారాయణరెడ్డి, మహ్మమద్ అలీ, మంగ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా గడ్డం వీరస్వామి



**గుండాల:** బహుజన సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సమీక్ష సమావేశానికి జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బి.ఎస్.పి సెంట్రల్ స్టేట్ కో- ఆర్డి నేటర్ దాగిల్ల దయానంద రావు హాజరయ్యారు. శనివారం గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామానికి చెందిన గడ్డం వీరస్వామి(సాహు) ని ఆలేరు నియోజక వర్గ ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా మీద నమ్మకం ఉంచి నా ఎన్నికకు కృషిచేసిన బహుజన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, నాపై మోపిన గురుతర బాధ్యతను తూచా తప్పకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ.. కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జోనల్ కోఆర్డినేటర్ కొంగరి బాలరాజు (పెరియార్), జిల్లా ఇంచార్జ్ గంధమల్ల లింగస్వామి, ఆలేరు, భువనగిరి నియోజక వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్రీకి ఉజ్వల భవిష్యత్తు



**హనుమకొండః** కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అమెరికాలో సీనియర్ శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ నీలారపు రఘుపతి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎంఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థులతో కెమిస్ట్రీ విషయ పరిజ్ఞాన అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన సందర్భంగా డాక్టర్ రఘుపతి విద్యార్థులను ఉద్దేశించి కెమిస్ట్రీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని, కెమిస్ట్రీలో విషయ పరిజ్ఞానము, ప్రయోగ నైపుణ్యం , టెక్నాలజీ లో పట్టు సాధిస్తే తప్పకుండా కెమిస్ట్రీలో శాస్త్రవేత్తలు అయ్యే అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకర జ్యోతి , డిపార్ట్మెంట్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

## వ్యాయామంతోనే ఆరోగ్యం



**మహబూబాబాద్ :** ప్రతీ రోజు వ్యాయామం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తమ సిబ్బందితో ఆచరణలో చూపించారు. శనివారం ఉదయం టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఎన్ టి ఆర్ స్టేడియం వరకు, తిరిగి ఎన్ టి ఆర్ స్టేడియం నుండి పోలీస్ స్టేషన్ వరకు సుమారుగా 5 కిలోమీటర్లు రన్నింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ 24/7 ఉద్యోగ బాధ్యతల్లో బిజీగా ఉండే ప్రతి పోలీస్ అధికారికి వ్యాయామం ఎంతగానో ఉపయోగ పడుతుందని, శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తద్వారా ఉద్యోగంలో చక్కటి ఫలితాలు సాధించవచ్చునని, ప్రతీ ఒక్కరు వ్యాయామం పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శివ, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం



**సిద్దిపేటః** ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల నేరవేరుతోందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ అన్నారు. అర్బన్ మండలంలోని తడకపల్లి గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల పక్కా ఇండ్ల నిర్మాణ పనులకు శనివారం పూజల భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చొరవ చూపిందని, లబ్ధిదారులు నిబంధనల మేరకు నిర్మాణాలను చేపట్టి, బిల్లులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భిక్షపతి, సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్క సతీష్ గౌడ్, దాస అంజన్న, పూజల గోపిక్రిష్ణ, డీసీసీ మహిళ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, సాయిప్రతాప్, రాకేశ్, రజని, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలన



**ధర్పల్లిః** నిజామాబాద్ నియోజవర్గం ధర్పల్లి మండల కేంద్రంలో శనివారం రోజు ఇందిరమ్మ ఇళ్ళను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు నాణ్యత తో కట్టుతున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని ప్రతి ఒక్కరు కూడా అర్హత ఉన్నవారికి ఇల్లు వస్తాయని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో మాట్లాడుతూ ఎవరైనా డబ్బులు అడిగారా.. అడిగితే నాకు వెంటనే ఫోన్ చేయండి అని అన్నారు. లబ్ధిదారులు స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మాకు సొంత ఇల్లు కల నెరవేరుతుందని అన్నారు. ఎవరు డబ్బులు అడగట్లేదు అని, ఈ ప్రభుత్వంలో చాలా సంక్షేమ పథకాలు ఇవ్వడంతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ధర్పల్లి మండల అధ్యక్షులు చిన్న బాలరాజ్, మాజీ సర్పంచ్ మిట్టపల్లి గంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు , లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెంగళూరు తొక్కిసలాట ఘటన

# వారే బాధ్యులు : రిపోర్ట్



ఐపీఎల్‌లో తొలి ట్రోఫీ నెగ్గిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) నిర్వహించతలపెట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాటఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 50 మంది వరకూ గాయపడ్డారు. ఇక ఈ ఘటనపై జ్యుడీషియల్ కమిషన్ తాజాగా రిపోర్ట్‌వెల్లడించింది. ఈ రిపోర్ట్‌ను కమిషన్ సీఎం సిద్ధరామయ్యకు సమర్పించింది. జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంవెలుపల జరిగిన తొక్కిసలాట ఘటనకు ఆర్సీబీ, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ నిర్వాహకులు డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్, బెంగళూరు పోలీసులే బాధ్యులని వెల్లడించింది. క్రౌడ్‌ను కంట్రోల్ చేయడం సాధ్యం కాదని తెలిసినప్పటికీ వారు ఈ కార్యక్రమాన్ని కొనసాగించారని పేర్కొంది. విధి నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణంగా పేర్కొంది. ఈ ఘటనలో ప్రణాళిక, సమన్వయం, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో లోపాలపై కమిషన్ దాదాపు నెల రోజుల పాటూ విచారణ జరిపింది. ఘటనాస్థలిని సందర్శించి ప్రత్యక్ష సాక్షులు, పోలీసు అధికారులు, కేఎస్‌సీఏ అధికారులు, ప్రభుత్వ ప్రతినిధుల నుంచి వాంగ్మూలాలను నమోదు చేసింది. ఈ విచారణలో స్టేడియం వద్ద భద్రతా ఏర్పాట్లు సరిగా లేవని గుర్తించింది. అంతేకాదు స్టేడియం లోపల 79 మంది పోలీసు సిబ్బంది మాత్రమే ఉన్నారని తెలిపింది. స్టేడియం బయట ఒక్క పోలీసు, చివరికి అంబులెన్స్‌లు కూడా లేవని విచారణలో గుర్తించింది. అంతేకాకుండా, కీలక అధికారులు ఘటనపై తక్షణమే స్పందించడంలో విఫలమయ్యారని విచారణలో తేలింది. కాగా, పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం గత నెల 4న నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది. తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ప్రభుత్వం తొలుత మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్సీబీ, కేఎస్‌సీఏ, డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఎఫ్ఆర్‌లు కూడా నమోదు చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించింది. ఇక ఈ ఘటన నేపథ్యంలో బెంగళూరు పోలీస్ కమిషనర్, మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు సహా ఐదుగురు పోలీసు అధికారులను తమ విధుల నుంచి ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనలో ఇప్పటికే పలువురు అరెస్టయ్యారు.


# టెన్నిస్ ప్లేయర్ రాధికా యాదవ్ మర్డర్





గురుగ్రామ్: టెన్నిస్ ప్లేయర్ రాధికా యాదవ్‌ను .. తండ్రి దీపక్ యాదవ్ తుపాకీతో కాల్చి చంపిన ఘటన తెలిసిందే. ఆ మర్డర్ వెనుక రాధిక నటించిన మ్యూజిక్ వీడియో కారణమై ఉంటుందని కొన్ని కోణాల్లో భావిస్తున్నారు. ఇనాముల్ హక్ అనే వ్యక్తితో కలిసి రాధికా.. ఆ రొమాంటిక్ మ్యూజిక్ వీడియో తీసింది. ఆ సాంగ్‌ను తొలుత తన ఇన్‌స్టాలో పబ్లిష్ చేసింది. ఆ తర్వాత ఆ ఇన్‌స్టా అకౌంట్‌ను డీయాక్టివేట్ చేసినట్లు తెలుస్తోంది. అయితే టెన్నిస్ ప్లేయర్ రాధికా యాదవ్ హత్యకు, తనకు ఎటువంటి లింకు లేదని ఆమెతో కలిసి సాంగ్‌లో నటించిన ఇనాముల్ హక్ తెలిపాడు. ఆ పాటను షూట్ చేసిన తర్వాత రాధికను మళ్లీ కలవలేదన్నాడు. ఢిల్లీలో జరిగిన టెన్నిస్ ప్రీమియర్ లీగ్ సమయంలో రాధికతో పరిచయడం ఏర్పడిందని, ఆ తర్వాత ఇద్దరం కలిసి మ్యూజిక్ వీడియో చేశామని, ఆ తర్వాత ఇద్దరు వేరు అయ్యామని ఇనాముల్ హక్ తెలిపాడు. మ్యూజిక్ వీడియో షూటింగ్ కోసం తన తల్లితో కలిసి రాధిక వచ్చిందని, ఆమెకు పేమెంట్ కూడా ఇచ్చామని, ఆ తర్వాత ఇద్దరం ఎప్పుడూ కలుసుకోలేదని ఇనాముల్ చెప్పాడు. రాధికా యాదవ్‌తో పర్సనల్ రిలేషన్ ఉందని వస్తున్న వదంతులను అతను కొట్టిపారేశాడు. ఆ రూమర్స్‌లో నిజం లేదని, అవన్నీ అవాస్తవాలన్నాడు. మా మధ్య స్నేహం కానీ, రిలేషన్ కానీ లేదన్నాడు. ఓ వీడియో ప్రాజెక్టు కోసం.. ఆమె కేవలం తనతో నటించినట్లు చెప్పాడు. రాధికా యాదవ్ మృతికి.. మతపరమైన కోణాన్ని జోడించడం పట్ల అతను ఆందోళన వ్యక్తం చేశాడు. దీన్ని హిందూ-ముస్లిం గొడవగా ఎందుకు చిత్రీకరిస్తున్నారో అర్థం కావడం లేదన్నాడు. దీంట్లో తన పాత్రేమీ లేదన్నాడు. మ్యూజిక్ వీడియో సాంగ్‌ను తండ్రి మెచ్చుకున్నట్లు రాధిక తనతో సెట్స్‌లో చెప్పిందని ఇనాముల్ గుర్తు చేశాడు. అంటే ఆ సాంగ్‌కు ఫ్యామిలీ సపోర్టు ఉందని అర్థమైంద న్నాడు. కానీ రాధిక తన ఇన్‌స్టా అకౌంట్‌ను కొన్నిసార్లు డీయాక్టివ్, రీయాక్టివ్ చేసిందన్నాడు. ఈ కేసులో తనను పోలీసులు ఇంకా ప్రశ్నించలేదన్నాడు. ఒకవేళ పోలీసులు దర్యాప్తుకు రమ్మంటే వెళ్తానని చెప్పాడు. వీడియోకు మంచి గుర్తింపు రాలేదని, అందుకే దాన్ని తొలగించాలనుకున్నాని, మరో టీమ్‌తో ఆ సాంగ్‌ను రీ రిలీజ్ చేయాలనుకున్నట్లు అతను చెప్పాడు. గురుగ్రామ్ ఆమెకు పేమెంట్ కూడా ఇచ్చామని, ఆ తర్వాతసెక్టార్ 57లో ఉన్న ఇంట్లో.. రాధికను తండ్రి దీపక్ యాదవ్ కాల్చి చంపాడు. శుక్రవారం ఆమెకు అంత్యక్రియలు నిర్వహించారు. పలుచోట్ల రాధికకు తుపాకీ తూటాలు దిగినట్లు డాక్టర్లు చెప్పారు. అటాప్సీ టైంలో నాలుగు బుల్లెట్లు తీసినట్లు డాక్టర్లు తెలిపారు. టెన్నిస్ అకాడమీ నడిపిస్తున్న కూతురు రాధికతో తండ్రికి విబేధాలు తలెత్తినట్లు పోలీసు ప్రతినిధి సందీప్ కుమార్ తెలిపారు. కానీ సోషల్ మీడియాలో ఉన్న మ్యూజిక్ వీడియోను తొలగించాలని రాధికపై తండ్రి వత్తిడి తీసుకు వచ్చినట్లు కొన్ని దర్యాప్తు కోణాల్లో తెలుస్తోంది.

# నిలకడగా భారత్ బుమ్రా మాయ ఫస్ట్ ఇన్నింగ్స్




పరుగుల వ్యవధిలో ముగ్గురు కీలక బ్యాటర్లు పెవిలియన్‌కు చేరడంతో ఇంగ్లండ్ 300 పరుగుల్లోపు ఆలౌట్ అవుతుందని భావించినా భారత పేసర్లు మరోసారి పట్టు విడిచారు. ఈ సిరీస్‌లో మంచి ఫామ్ మీదున్న స్మిత్.. వ్యక్తిగత స్కోరు ఒక్క పరుగు వద్ద సిరాజ్ బౌలింగ్‌లో ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్స్‌లో రాహుల్ వదిలేయడం భారత్ కొంపముంచింది. ఆ అవకాశాన్ని అతడు చక్కగా వినియోగించుకున్నాడు. కార్స్‌తో కలిసి 8వ వికెట్‌కు అతడు 84 రన్స్ జోడించడంతో ఇంగ్లండ్ పటిష్ట స్థితిలో నిలిచింది. అయితే లంచ్ విరామం తర్వాత రెండో ఓవర్లో సిరాజ్.. స్మిత్‌ను ఔట్ చేసి ఈ భాగస్వామ్యాన్ని విడదీశాడు. బుమ్రా.. ఆర్చర్ (4)ను క్లీన్‌బౌల్డ్ చేసి లార్డ్స్‌లో తొలిసారి ఐదు వికెట్ల ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. హాఫ్ సెంచరీ తర్వాత కార్స్‌ను సిరాజ్ బౌల్డ్ చేయడంతో ఇంగ్లండ్ కథ ముగిసింది.నిలిచిన రాహుల్‌ఆతిథ్య జట్టు మాదిరిగానే భారత్ సైతం ఆరంభంలో తడబడింది. వోక్స్ వేసిన ఫస్ట్ ఓవర్‌లోనే మూడు బౌండరీలు బాది జోరు కనబరిచిన యశస్వీ జైస్వాల్ (14) ఆర్చర్ రెండో ఓవర్లో సెకండ్ స్లిప్స్‌లో బ్రూక్‌కు చిక్కడంతో భారత్ తొలి వికెట్ కోల్పోయింది. కానీ మూడోస్థానంలో వచ్చిన కరుణ్‌తో కలిసి రాహుల్ ఇన్నింగ్స్‌ను ముందు కు నడిపించాడు. క్రీజులో కుదురుకునేదాకా ఆచితూచి ఆడిన కరుణ్.. ఆర్చర్ బౌలింగ్‌లో రెండు బ్యాక్ టు బ్యాక్ బౌండరీలతో అలరించాడు. కరుణ్ కాస్త వేగంగా ఆడినా రాహుల్ మాత్రం ఆచితూచి ఆడాడు. క్రీజులో నిలదొక్కుకున్న కరుణ్.. టీ విరామం తర్వాత స్టోక్స్ బౌలింగ్‌లో స్లిప్స్ వద్ద రూట్ వన్ హ్యాండెడ్ క్యాచ్‌తో అతడు నిష్క్రమించాల్సి వచ్చింది. రెండో వికెట్‌కు రాహుల్, కరుణ్ జోడీ 61 పరుగులు జోడించింది. అతడి స్థానంలో వచ్చిన కెప్టెన్ గిల్ (16) నిరాశపరిచాడు. చేతి గాయంతో వికెట్ కీపింగ్ బాధ్యతల నుంచి తప్పుకున్న పంత్.. బ్యాటింగ్‌కు వచ్చి మరో వికెట్ పడకుండా జాగ్రత్తపడ్డాడు. బషీర్ బౌలింగ్‌లో సింగిల్ తీసిన రాహుల్.. తన కెరీర్‌లో 19వ హాఫ్ సెంచరీ పూర్తిచేశాడు.రెండో రోజు తొలి సెషన్ ఆరంభం కాగానే బుమ్రా దెబ్బకు ఇంగ్లండ్ మిడిలార్డర్ కకావికలమైంది. అతడు వేసిన తొలి ఓవర్‌లో మొదటి బంతిని బౌండరీకి తరలించిన జో రూట్ (104) టెస్టులలో 37వ శతకాన్ని నమోదుచేశాడు. కానీ ఇంగ్లండ్‌కు ఆ ఆనందం ఎక్కువసేపు నిలువలేదు. బుమ్రా రెండు ఓవర్ల వ్యవధిలో ముగ్గురు కీలక బ్యాటర్లను పెవిలియన్‌కు పంపాడు. 86వ ఓవర్లో స్టోక్స్ (44)ను అద్భుతమైన బంతితో క్లీన్‌బౌల్డ్ చేసిన బుమ్రా.. తన మరుసటి ఓవర్లో ఆతిథ్య జట్టుకు డబుల్ స్ట్రోకులిచ్చాడు. 88వ ఓవర్లో మొదటి బంతి రూట్ బ్యాట్‌కు తాకి మిడిల్ వికెట్‌ను గిరాటేసింది. రెండో బంతికి వోక్స్.. జురెల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

## త్వరలో కొత్త బ్యాంకులు 2014 తర్వాత మళ్లీ

# బ్యాంకింగ్ లైసెన్సులను జారీ చేయనున్న ఆర్బీఐ




న్యూఢిల్లీ, దేశంలో కొత్త బ్యాంకులు రాబోతున్నాయి. దశాబ్దకాలం తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మళ్లీ బ్యాంకింగ్ లైసెన్సులను జారీ చేయబోతున్నట్టు తెలుస్తున్నది. దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి దోహదపడేలా బ్యాంకింగ్ రంగ విస్తరణపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్బీఐ చర్చిస్తున్నట్టు చెప్తున్నారు. ఇందులోభాగంగానే 2014 తర్వాత మరోసారి నూతన బ్యాంకుల కోసం ఆర్బీఐ లైసెన్సులు ఇచ్చే వీలుందని ఓ కథనంలో బ్లూంబర్గ్ పేర్కొన్నది. అయితే అటు ఆర్థిక శాఖ నుంచిగానీ, ఇటు ఆర్బీఐ నుంచిగానీ దీనిపై ఎలాంటి స్పందనా రాలేదు. కానీ ఈ వార్తల ప్రభావం దేశీయ స్టాక్ మార్కెట్లలో మాత్రం కనిపించింది. నష్టాల నుంచి బ్యాంకింగ్ షేర్లు కాస్త కోలుకోగలిగాయి. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారత్ ఉండాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు జీడీపీలో బ్యాంక్ ఫండింగ్ దాదాపు 130 శాతానికి పెరగాల్సిన అవసరం కనిపిస్తున్నది. ప్రస్తుతం ఇది 56 శాతంగానే ఉన్నది. అందుకే బ్యాంకింగ్ సేవల విస్తరణ అనివార్యంగా కేంద్రం, ఆర్బీఐలకు తోస్తున్నది .ఇదీ సంగతి.బ్యాంకుల ఏర్పాటుకు ముందుకు వచ్చే బడా సంస్థలకు షేర్‌హోల్డింగ్‌పై ఆంక్షలతో లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకొనేందుకు అనుమతించే అవకాశాలున్నట్టు సమాచారం. అలాగే ఇప్పుడున్న బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లను పూర్తిస్థాయి బ్యాంకులుగా సేవలందించేలా ప్రోత్సహించాలని కూడా కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు చెప్తున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో విదేశీ మదుపరుల వాటాలను పెంచేలా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్టూ తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ వాటా 20 శాతానికి మించరాదు. ఈ స్థాయికి పెరగాలన్నా ప్రభుత్వ అనుమతి కావాల్సిందే. నిజానికి బ్యాంకింగ్ లైసెన్సులకు దరఖాస్తు పెట్టుకోవడానికి వీల్లేకుండా భారీ వ్యాపార, పారిశ్రామిక సంస్థలపై 2016లోనే మోదీ సర్కారు నిషేధం విధించింది. అయితే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించవచ్చన్న స్టాక్ మార్కెట్లలో మాత్రం అంచనాల ఎన్నాయి. ర్బీఐలకు తోస్తున్నది. ఇదీ అందుకే ఆంక్షలతో కూడిన అనుమతులు వస్తాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బ్యాంకింగ్ ప్రయోజనాల దుర్వినియోగం, దివాలా వంటి ప్రమాదాలు పొంచి ఉండటమే ఇందుకు కారణమని అంటున్నారు. బ్యాంకుల విలీనం చిన్న బ్యాంకులను విలీనం చేసి పెద్ద బ్యాంకులను ఏర్పాటు చేస్తే లాభదాయకంగా ఉంటుందన్న అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి. దీంతో మరికొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు కనుమరుగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా బ్యాంకులు ఇతర బ్యాంకుల్లో కలిసిపోయాయి. మరోవైపు దక్షిణాది రాష్ట్రాల్లోగల కొన్ని ఎన్‌బీఎఫ్‌సీలను పూర్తిస్థాయి బ్యాంకింగ్ సర్వీసుల్లోకి వచ్చేలా ప్రోత్సహించాలని కేంద్రం చూస్తున్నది. బ్లూంబర్గ్ వివరాల ప్రకారం భారత్ తరఫున ప్రస్తుతం ఎస్బీఐ, హెచ్‌డీఎఫ్‌సీలు మాత్రమే ఆస్తులపరంగా ప్రపంచంలోని టాప్-100 బ్యాంకుల్లో ఉన్నాయి.

# క్షీణించిన నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు




న్యూఢిల్లీ,: ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఈ నెల 10దాకా దేశంలో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు దాదాపు రూ.5.63 లక్షల కోట్లుగానే ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2024-25) ఇదే వ్యవధితో పోల్చితే 1.34 శాతం క్షీణించాయి. నాడు రూ.5.70 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇందుకు కారణం అధిక రిఫండ్సేనని శుక్రవారం విడుదలైన ప్రభుత్వ గణాంకాలు చెప్తున్నాయి. కాగా, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి జూలై 10 వరకు నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు సుమారు రూ.2 లక్షల కోట్లుగా ఉన్నాయి. వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు, సంస్థల ద్వారా జరిగిన నాన్-కార్పొరేట్ ట్యాక్స్ కలెక్షన్స్ రూ.3.45 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇక సెక్యూరిటీస్ లావాదేవీ పన్ను వసూళ్లు రూ.17,874 కోట్లుగా ఉన్నట్టు తేలింది. నికర రిఫండ్స్ 38 శాతం పెరిగి రూ.1.02 లక్షల కోట్లుగా నిలిచాయి. దీంతో స్థూల ప్రత్యక్ష పన్ను వసూళు రూ.6.65 లక్షల కోట్లుగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.25.20 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్ను వసూళ్లు నమోదు కావచ్చని కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తున్నది.

# 83 వేల దిగువకు సెన్సెక్స్



ముంబై, : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టపోయాయి. ఐటీ, వాహన, ఎనర్జీ రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో ఇరు సూచీలు ఒక్క శాతం వరకు పతనం చెందాయి. ప్రారంభంలో లాభపడిన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు సూచీలను నష్టాలవైపు నడిపించాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 689.81 పాయింట్లు కోల్పోయి 83 వేల పాయింట్ల దిగువకు 82,500 వద్దకు జారుకున్నది. మొత్తం సూచీల్లో 2,450 షేర్లు నష్టపోగా, 1,557 షేర్లు లాభాల్లో ముగిశాయి. మరో సూచీ నిఫ్టీ 205.40 పాయింట్లు కోల్పోయి 25,149.85 వద్ద ముగిసింది. మొత్తంమీద ఈవారంలో సెన్సెక్స్ 932.42 పాయిం ట్లు(1.11 శాతం), నిఫ్టీ 311.15 పాయింట్లు (1.22 శాతం) నష్టపోయింది. దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ నిరుత్సాహక మొత్తం సూచీల్లో 2,450 షేర్లు నష్టపోగా, 1,557ఆర్థిక ఫలితాలు ప్రకటించడం మదుపరుల్లో ఆందోళనను పెంచింది. ఫలితంగా అమ్మకాల బటన్ నొక్కడంతో ఐటీ, టెలికాం, వాహన, రియల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్ రంగ షేర్లు కుదేలయ్యాయని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ తాప్సీ తెలిపారు. సూచీల్లో టీసీఎస్ షేరు 3.46 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటర్స్, టైటాన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్, ట్రెంట్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ షేర్లు నష్టపోయాయి. కానీ, హెచ్‌యూఎల్ షేరు 4.61 టాప్ గెయినర్‌గా నిలిచింది.

## ఎగుమతులకు రిస్కే.. సీడీఎస్‌సీవో

# సర్క్యులర్‌పై ఫార్మెక్సిల్ ఆందోళన

సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్‌సీవో) ఇటీవల జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే సమీక్షించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖను శుక్రవారం ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్) కోరింది. ఓఎన్‌డీఎల్ఎస్ పోర్టల్ ద్వారా ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ప్రొడక్ట్ (సీవోపీపీ) దరఖాస్తుల సమర్పణను సీడీఎస్‌సీవో తప్పనిసరి చేస్తూ సదరు సర్క్యులర్ విడుదలైంది. ఈ నేపథ్యంలోనే ఫార్మెక్సిల్ పైవిధంగా విజ్ఞప్తి చేసింది. ఎగుమతుల్లో గట్టిగానే సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. ఎగుమతులు ఆలస్య మైతే అంతర్జాతీయ మార్కెట్‌లో కస్టమర్లు ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుంటారని




ఫార్మాస్యూటికల్ ప్రొడక్ట్‌ఫార్మెక్సిల్ డీజీ కే రాజా భాను వివరించారు.

# శంకర్ డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'వేళ్పారి'

## కొత్త టెక్నాలజీని పరిచయం చేస్తానంటూ ప్రకటన

కొందరు దర్శకులు సినిమా పరిశ్రమలో తమ టాలెంట్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటారు. అలాంటి వారిలో శంకర్ ఒకరు. "జెంటిల్మన్" నుంచి "రోబో" వరకూ అత్యుత్తమ చిత్రాలు తెరకెక్కించి స్టార్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. కాని ఈ మధ్య శంకర్ పరిస్థితి దారుణంగా మారింది. ఆయన తీసిన సినిమాలు డిజాస్టర్స్‌గా మారుతున్నాయి. 'ఇండియన్ 2', 'గేమ్ ఛేంజర్ వంటి భారీ పాన్‌ఇండియా సినిమాలు రూపొందించిన శంకర్%% రెండింటితోనూ తీవ్రంగా నిరాశపరిచారు. స్క్రిప్ట్ సెలెక్షన్ , స్క్రీన్ ప్లే అన్నింటిలో విఫలం కావడంతో ఆ సినిమాలు కనీస అంచనాలను కూడా అందుకోలేకపోయాయి. ఫలితంగా శంకర్ బ్రాండ్ మీదే నెగటివ్ కామెంట్స్ వస్తున్నాయి.అయితే ఇప్పుడు శంకర్ తదుపరి చిత్రం గురించి ఇండస్ట్రీలో పెద్ద చర్చ నడుస్తోంది. 'గేమ్ ఛేంజర్' ప్రమోషన్ సందర్భంగా శంకర్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్ 'వేళ్పారి' నవల ఆధారంగా రూపొందిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజా వార్తల ప్రకారం, శంకర్ ఈ ప్రాజెక్ట్‌ను అజిత్‌తో చేయాలనుకుంటున్నారని ఊహాగానాలు మొదలయ్యాయి. మరోవైపు కన్నడ హీరో యష్‌తో చేస్తాడని ఓ ప్రచారం నడుస్తుంది. మరి వీటిలో ఏది నిజం అవుతుందో చూడాల్సి ఉంది. అయితే టెక్నికల్‌గా ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని చూపించే శంకర్ నుంచి వచ్చిన ఎన్నో వండర్స్ లో 'రోబో' చిత్రం కూడా ఒకటి. అయితే లేటెస్ట్ గా శంకర్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తనకి ఒకప్పుడు రోబో సినిమా డ్రీం ప్రాజెక్ట్ అయితే ఇపుడు తనకి 'వేళ్పారి' సినిమా డ్రీం ప్రాజెక్ట్ అని కామెంట్స్ చేశారు.ఈ సినిమా ప్రౌడ్ ఇండియన్ తమిళ్ సినిమాగా నిలుస్తుంది అని ఈ సినిమా ద్వారా అవతార్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ తరహాలో కొత్త టెక్నాలజీలని పరిచయం చేసే స్కోప్ ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఆల్రెడీ హాట్ డిస్కషన్స్ మొదలు కాగా, కొందరు నెగెటివ్ కామెంట్స్ చేస్తున్నారు. శంకర్ మళ్ళీ డబ్బులు వేస్ట్ చేయబోతున్నారని, 24 గంటల ఫుటేజ్ తీయబోతున్నారని కొందరు విమర్శలు గుప్పిస్తున్నారు. మరి ఈ చిత్రంతో అయిన శంకర్ తన సత్తా చూపించనున్నారా లేదా అనేది చూడాలి.




# రియల్ పీపుల్ స్టార్.. రూ.2 కోట్లతో హాస్పిటల్ నిర్మించిన తన పేరు కూడా పెట్టుకోని ఆర్. నారాయణ మూర్తి



తెలుగు సినీ పరిశ్రమలో అరుదైన వ్యక్తిత్వం ఉన్న వారిలో ఆర్. నారాయణమూర్తి ఒకరు. నటుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, ప్రజా సమస్యలను వెండితెరపై ప్రతిబింబించే దర్శకునిగా, నిర్మాతగా పరిణమించింది. సామాజిక చైతన్యాన్ని, సామాజిక న్యాయాన్ని తన సినిమాలలో చూపించి ప్రజలని చైతన్యవంతులుగా మార్చే ప్రయత్నం చేశారు ఈ 'పీపుల్స్ స్టార్', ఇప్పుడు మరో మానవీయ అంశాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఆయన దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'యూనివర్సిటీ (పేపర్ లీక్)' . ఈ నెల ఆగస్టు 22న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ మూవీకి సంబంధించి జోరుగా ప్రమోషన్ కార్యక్రమాలు చేపడుతున్నారు.ఎపర్ లీక్ అంశం ద్వారా విద్యావ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపేలా రూపొందిన ఈ చిత్రం, సమాజంలోని విద్యార్థుల ఆవేదనను తెరపై ఆవిష్కరించనుంది. తాను ఎంచుకునే ప్రతి కథ కూడా ఒక సామాజిక ఉద్యమమే అవుతుందన్న నమ్మకంతో నారాయణమూర్తి మరోసారి తన మార్క్ మెసేజ్ ఇవ్వనున్నారు.తాజాగా మూవీకి సంబంధించి ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో గోరటి వెంకన్న , అద్దంకి దయాకర్, దేశపతి శ్రీనివాస్, అందెశ్రీ, జయరాజ్, నందిని సిదారెడ్డి, ప్రొఫెసర్ ఖాసీం తదితరులు పాల్గొని ఆర్.నారాయణమూర్తి గొప్పతనాన్ని కొనియాడారు. గోరేటి వెంకన్న మాట్లాడుతూ.. ఆర్. నారాయణమూర్తిని సినిమా రంగానికే కాకుండా సమాజానికీ గర్వకారణమైన వ్యక్తి గా అభివర్ణించారు. "వెయ్యిమంది కాదు.. పదివేల మంది ఒక్కో లక్ష రూపాయులు ఇచ్చేంత ఫ్రెండ్స్ నారాయణ మూర్తికి ఉన్నారు. ఊర్లో రెండు కోట్లు పెట్టి ఒక హాస్పిటల్ కట్టించి నాగం జనార్ధన్ రెడ్డి గారి పేరుతోతో ప్రజలకు అంకితం చేశారు ఆయన. దానికి ఆయన తన పేరు గానీ, తన తల్లిదండ్రుల పేరుకాని పెట్టుకోలేదు. అందరి కన్నా ముందు వారి ఊర్లో ఆయన నాన్నగారి కోరిక మేరకు ఆలయం కట్టించారు. కాని ఏ నాడు చెప్పుకోలేదు. తన స్వార్ధం గురించి ఆలోచించకుండా మా లాంటి వాళ్లని ముందుకు నడిపించాడు. పైకి సాధారణంగా కనిపించిన కూడా రాజకీయ అంశాలపై ఆయనకు చాలా పట్టు ఉంది.విప్లవ భావాలు కలిగినా ఏనాడు హింసను ప్రోత్సహించలేదు. హింసను ఇష్టపడే ఏ మనిషీ మనిషే కాదని చెబుతూనే.. ఈ వ్యవస్థలో మనుషులు అనివార్యంగా హింసకు ఎలా ప్రేరేపించబడతారో, హింసా రాజ్యం ఎలా ఉంటుందో తన సినిమాల్లో చూపించారు. సినీ ఇండస్ట్రీకొచ్చిన ఎందరో తమ భావాలను మార్చుకున్నా ఆర్.నారాయణమూర్తి మాత్రం అప్పటి నుండి ఇప్పటి వరకు తన భావాలను, మార్గాన్ని మార్చుకోకుండా ఒకే పంథాలో వెళ్తున్నారు అని అన్నారు గోరేటి వెంకన్న.

# వింబుల్డన్‌లో సందడి చేసిన జాన్వీ కపూర్, శిఖర్ పహారియా




బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన ప్రియుడు శిఖర్ పహారియాతో కలిసి వింబుల్డన్ 2025 సెమీ–ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించారు. జూలై 11న లండన్‌లోని ఆల్ ఇంగ్లాండ్ లాన్ టెన్నిస్ అండ్ క్రోకెట్ క్లబ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌కు వీరిద్దరూ హాజరయ్యారు. స్టైలిష్ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు.జాన్వీ కపూర్ చెకర్డ్ డ్రెస్సులో, శిఖర్ పహారియా బ్లూ సూట్‌లో కనిపించారు. వీరిద్దరి ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జాన్వీ కపూర్, శిఖర్ పహారియా తమ బంధాన్ని ఇప్పటివరకు అధికారికంగా ధృవీకరించనప్పటికీ, వీరి పబ్లిక్ అప్పియరెన్స్ వారి రిలేషన్‌షిప్‌పై చర్చకు దారి తీస్తున్నాయి. సినిమాల విషయానికొస్తే, జాన్వీ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి 'పెద్ది' చిత్రంలో నటిస్తోంది. అలాగే హిందీలో 'సన్నీ సంస్కారి కి తులసి కుమార్', 'పరమ్ సుందరి' వంటి చిత్రాల్లో కూడా నటిస్తున్నారు.ఇక సినిమాల విషయానికొస్తే జాన్వీ కపూర్ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది చిత్రంలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్నారు. దీంతో పాటు హోమ్‌బౌండ్, సన్నీ సంస్కారి కి తులసి కుమారి, పరమ్ సుందరి లాంటి బాలీవుడ్ సినిమాల్లో కనిపించనుంది.

# మొగలి రేకులు సాగర్ నటించిన ది 100 మెప్పించిందా





'మొగలి రేకులు' సీరియల్‌లో ఆర్కే నాయుడి తెలుగు బుల్లితెర ప్రేక్షకులకు చేరువయ్యారు సాగర్. ఆర్కే నాయుడి పాత్రకు మహిళల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. ఆ ఫేమ్‌తో సినిమాల్లో ఎంట్రీ ఇచ్చారు సాగర్. మాన్ అఫ్ ది మ్యాచ్, సిద్ధార్థ, షాదీ ముబారక్ సినిమాల్లో హీరోగా నటించి మంచి మార్కులే సంపాదించుకున్నాడు. కాస్త విరామం తర్వాత 'ది 100'సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు.. రాఘవ్ ఓంకార్ శశిధర్ ఈ చిత్రానికి దర్శకుడు. రమేష్ కరుటూరి, వెంకీ పూశడపు నిర్మాతలు. నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఎలా ఉందో చూద్దాం. ఐపీఎస్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని ఏసీపీగా బాధ్యతలు చేపడతాడు. అలా డ్యూటీ ఎక్కడో లేదో నగరంలో రాబరీ గ్యాంగ్ కేసును టేకప్ చేస్తాడు. అదే సమయంలో తను ఇష్టపడిన యువతి ఆర్తి(మిషా నారంగ్) కూడా రాబరీ గ్యాంగ్ బాధితురాలని తెలుస్తుంది. ధాంతో విక్రాంత్ ఆ కేసును మరింత సీరియస్‌గా తీసుకుంటాడు. విచారణలో అతనికి ఓ సంచలన నిజం తెలుస్తుంది. ఆ నిజం ఏంటి? ఆ గ్యాంగ్ ఆర్తి కుటుంబాన్నే ఎందుకు టార్గెట్ చేసింది? సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మధు (విష్ణు ప్రియ) ఆత్మహత్య వెనుక ఉన్న నిజం ఏంటి? బిజినెస్‌మ్యాన్, వల్లభ (తారక్ పొన్నప్ప), విద్యా(ధన్య బాలకృష్ణ) ఎవరు? అనేక చిక్కుముడులు ఉన్న ఈ కేసును విక్రాంత్ ఈ కేసుని ఎలా పరిష్కరించాడనేది కథ.పోలీస్ నేపథ్యం ఉన్న సినిమాలు, ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌కు ఎప్పుడు ఒకే ఫార్మెట్ ఉంటుంది. విలన్ క్రైమ్ చేస్తే దాన్ని ఛేధించడం పోలీస్ పని. దీనికి తోడు టర్న్‌లు, ట్విస్ట్‌లు అదనంగా ఉంటాయి. అయితే ఈ క్రైమ్ జరిగిన తీరు, దాని చుట్టూ అల్లుకున్న కథ, హీరో తన ముఖ్యం. దాని మీదే సినిమా ఫలితం ఉంటుంది. ఈ తరహా చిత్రాల్లో ట్విస్ట్‌లు, టర్న్‌లు ప్రేక్షకుడి ఊహకు అందకుండా ఉండాలి. స్క్రీన్‌ప్లే టైట్‌గా ఉండాలి. థ్రిల్ చేసే సన్నివేశాలుండాలి. అప్పుడే ప్రేక్షకుడు కన్ను ఆర్పకుండా సినిమాలో లీనమవుతాడు. అక్కడే దర్శకుడి ప్రతిభ బయటపడుతుంది. అయితే ఇక్కడ దర్శకుడు కథను డెలివర్ చేయడంలో కాస్త తగబడ్డాడు. అమ్మాయి ఆత్మహత్య సీన్‌తో కథను ఆసక్తికరంగా మొదలుపెట్టాడు. తదుపరి ఐపీఎస్ అధికారిగా హీరో ఎంట్రీ సీన్‌ని చక్కగా ప్లాన్ చేశాడు. రాబరీ గ్యాంగ్ కేసుని టేకాప్ చేసిన తర్వాత కథపై ఆసక్తి పెరుగుతుంది. రాబరీ గ్యాంగ్‌ని పట్టుకునేందుకు హీరో చేసే ప్రయత్నం.. ఓ ట్విస్ట్.. ఆసక్తిని పెంచుతుంది. రాబరీ గ్యాంగ్ బంగారం మాత్రమే ఎత్తుకెళ్తడం వెనుక ఉన్న రహస్యం ఏంటనే క్యూరియాసిటీ ప్రేక్షకులకు కలుగుతుంది. గ్యాంగ్ దొరికిన తర్వాత ట్విస్ట్ ఆకట్టుకుంటుంది. ఇక సెకండాఫ్ కాస్త ఎమోషనల్‌గా ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి కొత్త పాత్రలు, ఫ్లాష్‌బ్యాక్‌తో రన్ కాస్త స్లో అవుతుంది. అదంతా కూడా ఊహకు అందేలా ఉంటుంది. క్లైమాక్స్‌లో సందేశం బావుంది. అది ప్రేక్షకుల్ని ఆలోజింపచేస్తుంది. మొగలి రేకులు సీరియల్‌లో ఆర్కే నాయుడిగా పోలీస్ పాత్ర పోషించి మెప్పించిన సాగర్ ఈ చిత్రంలోనూ అదే స్థాయి నటనతో ఆకట్టుకున్నాడు. ఐపీఎస్ అధికారిగా పాత్రలో ఒదిగిపోయాడు. బాడీ లాంగ్వేజ్, లుక్స్ అచ్చు పోలీస్ లా ఉండడం అతడిలో మెయిన్ ప్లస్ పాయింట్. యాక్షన్ సీన్స్ అదరగొట్టాడు. హీరోయిన్ మిషా నారంగ్ తన నటనతో ఆకట్టుకుంది. పాత్రలో భావోద్వేగాలను బాగా క్యారీ చేసింది, విష్ణు ప్రియ, విద్య పాత్రలో ధన్య బాలకృష్ణ పాత్రలకు న్యాయం చేశారు. తారక్ పొన్నప్ప విలనిజం బాగా పండించాడు. తల్లి పాత్రలో కల్యాణి నటరాజన్ ఎప్పట్లానే చాలా చక్కని స్క్రీన్ ప్రెజన్స్‌తో అలరించారు. గిరిధర్, ఆనంద్ తదితరులు పరిధి మేరకు నటించారు. శ్యామ్ కె.నాయుడు సినిమాటోగ్రఫీ వర్క్ బావుంది. కానీ కలర్ గ్రేడింగ్ డల్‌గా ఉంది. హర్షవర్ధన్ రామేశ్వర్ నేపథ్య సంగీతం సినిమాకు ప్లస్ అయింది. పాటలు ఆకట్టుకునేలా లేవు. ఎడిటర్ వర్క్ కూడా ఫర్వాలేదనిపించింది. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్టు ఉన్నాయి. ఇలాంటి ఇన్వెస్టిగేషన్ కథకు డీటెయిలింగ్ చాలా ముఖ్యం. అది లేకపోతే కథ రక్తి కట్టదు. అయితే పలు సన్నివేశాల్లో నాచురాలిటీ మిస్ అయింది. ఓ సందర్భంలో మర్డర్ స్పాట్‌ను చూపించే విధానంలో సహజత్వం కనిపించలేదు. దర్శకుడు రాఘవ్ ఓంకార్ శశిధర్ తెరపై అంతా సహజంగా చూపించాలనుకున్నాడు. ఆ తపన కనిపించింది కానీ. పూర్తి స్థాయిలో అది వర్కవుట్ కాలేదు. అక్కడక్కడా బలవంతంగా కమర్షియల్ అంశాలను జోడించాడు. కథ విషయంలో దర్శకుడి ఆలోచన బావుంది కానీ తెరకెక్కించే విధానంలో ఇంకాస్త వర్క్ చేసుంటే బావుండేది. లాజిక్కులు పెద్దగా మిస్ కాలేదు. కమర్షియల్ కోణంలోకి వెళ్లి సీన్స్‌ను డీవియేట్ చేయడం మినహాయిస్తే లాజిక్ పరంగా కథను బాగానే రన్ చేశాడు. ఒక షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ ఇక్కడి దాకా తీసుకురావడం గ్రేట్ అనే చెప్పాలి. ఓవ దర్శకుడి ప్రయత్నం ఎంగేజింగ్‌గా ఉంది.

# సుహాస్ నటించిన ఓ భామ.. అయ్యో రామ ఎలా ఉందంటే




కలర్ ఫోటో' ఫేం సుహాస్ఎంచుకునే పాత్రలు భిన్నంగా ఉంటాయి. మినిమం గ్యారెంటీ అనేలా ఆయన సినిమాలు రూపొందుతుంటాయి. సుహాస్ తాజా చిత్రం 'ఓ భామ.. అయ్యో రామ'. మాళవిక మనోజ్ కథానాయిక. రామ్ గోదల దర్శకత్వంలో హర్ష నల్ల నిర్మించిన ఈ చిత్రం ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి సుహాస్ ఖాతాలో హిట్ పడిందా? లేదా – అనేది చూద్దాం.కథ: చిన్నతనంలోనే తల్లి (అనిత)ను కోల్పోతాడు. తండ్రికి (రవీంద్ర విజయ్ ) రామ్ అంటే గిట్టదు. అతన్ని దూరం పెడతాడు. తల్లి మరణించడంతో మేనమామ (అలీ) రామ్ బాధ్యత తీసుకుంటాడు. అక్కడి నుంచి రామ్‌కి ఏ లోటు లేకుండా చూసుకుంటాడు. రామ్ దర్శకుడు కావాలనేది అతని తల్లి కల. కానీ అతను సినిమాలకు దూరంగా ఉంటూ పెద్ద చదువుల కోసం ఫారెన్ వెళ్ళాలనుకుంటాడు. సత్యభామ (మాళవిక మనోజ్) అనే అమ్మాయి రాకతో రామ్ జీవితం మారిపోతుంది. అమ్మ లేని లోటును సత్యభామ తీరుస్తుంది. ఆమె రాక అతనిలో ఎలాంటి మార్పు తీసుకొచ్చింది. సినిమాలకు దూరంగా ఉండే అతను ఆ దిశగా అడుగులు వేయడానికి కారణమేంటి? సినిమా డైరెక్టర్ కావాలానే తల్లి కోరికకు అతను ఎందుకు దూరంగా ఉన్నాడు? రామ్, సత్యభామల ప్రేమ కథ కంచికి చేరిందా లేదా? అన్నది కథ.కెరీర్, మదర్ సెంటిమెంట్‌తో కూడిన లవ్‌స్టోరీ ఇది. సింపుల్ కాలేజీ కుర్రాడి కథగా మొదలై ప్రేమ, భావోద్వేగాల వైపు నడుస్తుంది. కథగా చూసినప్పుడు ఫస్టాఫ్‌లో హీరోయిన్ యాక్సిడెంట్, దాని నుంచి కాపాడటం, ఆమె హీరోకి ఫిదా కావడం, అతని వెంట పడటం, అతనికి దగ్గరై సరదాగా తిరగడం వంటి సన్నివేశాలు పాత చింతకాయ పచ్చడి అనిపిస్తాయి. హీరో–హీరోయిన్, స్నేహితుల మధ్య సాగే ప్రతి సన్నివేశం రొటీన్‌గానే సాగింది. అందులో కాస్త వేరియేషన్ చూపించి కొత్తగా ప్లాన్ చేసి ఉంటే ల్యాగ్, రొటీన్ అనే భావన కలిగేది కాదు. లవ్ ట్రాక్, రొమాన్స్ కూడా జస్ట్ ఓకే అనేలా ఉన్నాయి. ఇంటర్వెల్‌లో ట్విస్ట్ కొంత వరకూ ఫర్వాలేదు. సెకండాఫ్ నుంచి కథ సీరియస్ ట్రాక్‌లోకి వెళ్తుంది. మేనల్లుడి మీద బాధ్యతగా వ్యవహరించే అలీ పాత్ర ఎమోషన్‌గా సాగుతుంది. హీరో తల్లి మరణించడం, రామ్‌ని దగ్గరకు తీసుకోవడం అల్లుడి కోసం పెళ్ళి చేసుకోకపోవడం వంటి సీన్లు భావోద్వేగాన్ని కలిగిస్తాయి. సెంటిమెంట్ కూడా బాగానే వర్కవుట్ అయింది. పూర్తిగా కమర్షియల్ ఫార్మెట్‌లో తీసి దానికి మదర్ సెంటిమెంట్ టచ్ ఇచ్చాడు దర్శకుడు. అన్ని చోట్ల కాకపోయినా కొన్ని చోట్ల ఫన్, ఎమోషన్ బాగా వర్కవుట్ అయింది. హీరో తన తండ్రి వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు అనే సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కూడా బావుంది. చివర్లో ట్విస్ట్ సస్పెన్స్‌ని క్రియేట్ చేస్తుంది. క్లైమాక్స్‌లో రూట్ మార్చినట్టి మార్చి అసలు విషయం రివీల్ చేసిన తీరు బాగుంది. రొటీన్‌గా కాకుండా ట్విస్ట్‌తో కథను ముగించారు. అయితే లాజిక్‌తో వెతికే వారికి ఆ సీన్స్ అంతగా ఎక్కవు. యూత్‌ని ఎట్రాక్ట్ చేసే ప్రయత్నం చేశారు కానీ అది ఇంకాస్త డీప్‌గా చేసుంటే రిజల్ట్ మెరుగ్గా ఉండేది. నటీనటుల విషయానికొస్తే.. సుహాస్ ఎంచుకునే పాత్రలన్నీ పక్కింటి కుర్రాడిలాగా ఉంటాయి. ఇందులో రామ్ పాత్రలో ఒదిగిపోయాడు. నటుడిగా ఇప్పటిదాకా అతను ఎక్కడా ఫెయిల్ కాలేదు. సత్యభామ పాత్రకు మాళవిక మనోజ్ కరెక్ట్‌గా యాప్ట్ అయింది. అందంగా, చక్కని అభినయంతో అలరించింది. నటన పరంగా సుహాస్‌ని డామినేట్ చేసిందని చెప్పొచ్చు. సుహాస్ తల్లిగా 'నువ్వు నేను' ఫేం అనిత చక్కగా నటించింది. చాలా ఏళ్ళ తర్వాత తెరపై కనిపించినా చక్కని నటనతో ఆకట్టుకుంది. మదర్‌గా ఎమోషనల్ సీన్లలో మెప్పించింది. రామ్‌కి తండ్రి పాత్రలో రవీంద్ర విజయ్ కూడా ఫర్వాలేదనిపించాడు. హీరోయిన్ తండ్రి పాత్రలో పృథ్వీ నటన బాగుంది. చాలాకాలం తర్వాత అలీకి నిడివి ఎక్కువున్న పాత్ర దక్కింది. నవ్వులతో పాటు భావోద్వేగాన్ని పంచాడు. సుహాస్ ఫ్రెండ్స్‌గా సాత్విక్ నవ్వించారు. నయని పావనికి మంచి పాత్రే దక్కింది. అన్నపూర్ణ ఎప్పటిలాగే బాగానే చేశారు. దర్శకుడు హరీష్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరిశారు. మణికందన్ సినిమాటోగ్రఫీ సినిమాకి హైలైట్‌గా నిలిచింది. విజువల్స్ కలర్‌ఫుల్‌గా ఉన్నాయి. బ్రహ్మకడలి ఆర్ట్ వర్క్‌లో తన మార్క్ చూపించాడు. భవిన్ ఎం షా ఎడిటింగ్ కూడా ఓకే. నేపథ్య సంగీతం పరంగా రథన్ మ్యూజిక్ సినిమాకి మరో ప్లస్. పాటలు అంతగా గుర్తు పెట్టుకునేలా లేవు. నిర్మాణ విలువలు బావున్నాయి.దర్శకుడు రామ్ గోదల రాసుకున్న కథ బాగానే ఉంది. సినిమాలో ఎక్కడా అసభ్యత లేదు. కొన్ని సన్నివేశాలు రొటీన్‌గా అనిపించినా మరి కొన్ని చోట్ల కన్విన్స్ చేసేలా ఉండటంతో ఫర్వాలేదు అనిపిస్తుంది. ఓవరాల్‌గా చూస్తే కథలో ఉన్న బలానికి తగ్గ ఎమోషన్స్ తెరపై కనిపించలేదు.ట్యాగ్‌లైన్: రామ... రొటీన్ భామ రేటింగ్: 2.5/5

# మహేష్ మేనల్లుడి కొత్త సినిమా




టాలీవుడ్ టాప్ బ్యానర్ సితార ఎంటర్‌టైన్‌మెంట్ ఒకవైపు అగ్ర హీరోలతో భారీ చిత్రాలను నిర్మిస్తూనే.. మరోవైపు విభిన్న కథాంశాలతో కంటెంట్ ప్రధానమైన సినిమాలతో తీసుకోస్తుంది. అదే కోవలో ఈ సంస్థ నుంచి వస్తున్న మరో చిత్రం 'వీసా–వింటారా సరదాగా'. మహేశ్ బాబు మేనల్లుడు, యువ నటుడు అశోక్ గల్లా, శ్రీగౌరీప్రియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో ఉద్భవ్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. అమెరికా నేపథ్యంలో లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల జీవితాలను ఈ సినిమా ఆవిష్కరించబోతున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com